


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం 26 జూలై 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 11

## 1న జమ్మలమడుగుకు ...

# సీఎం బాబు రాక

**పేదలకు సామాజిక పెన్షన్ల పంపిణీ**

**రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పక్కా ఏర్పాట్లు చేయండి**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ఆగస్టు 1న జమ్మలమడుగు నియోజకవర్గంలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ ఇంచార్జి భూపేష్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ..మిగతా 2పేజీలో

# ఎవరీ.. విజయలక్ష్మి ?



**బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌పై అయోమయం**

**చైర్మన్‌గా ప్రకటించిన బీజేపీ విజయలక్ష్మి ఎవరు?**

**తలలు పట్టుకుంటున్న బీజేపీ, టీడీపీ నేతలు**

**ఎవరో తెలియదంటున్న బీజేపీ**

**మార్కెట్ కమిటీని టీడీపీకే కేటాయించాలని ఆ పార్టీ నేతల పట్టు**

**తమకేమీ పట్టనట్లు మౌనంగా ఉన్న టీడీపీ ఇంఛార్జి రితీష్‌రెడ్డి**

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు పంపిణీలో ఆచితూచి అడుగేస్తోంది. టీడీపీ, బీజేపీ, జనసేన ద్వితీయ శ్రేణి నేతలు పదవుల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. పొలిటికల్ బిగ్‌బాసుల ద్వారా తీవ్రంగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో కష్టించినవారికి, పార్టీ అభివృద్ధికోసం నిజాయితీగా పని చేస్తున్న వారిని ప్రత్యేకంగా గుర్తించి పదవులు కట్టబెడుతున్నట్లు ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఆ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పదవుల పంపిణీ జరుగుతోంది. ఇటీవల మార్కెట్ కమిటీలకు, సహకార సంఘాలకు ప్రభుత్వం చైర్మన్లను ప్రకటించింది. కడప జిల్లాకు సంబంధించి పది మార్కెట్ కమిటీలుండగా అందులో ఇప్పటికే ఆరు మార్కెట్ కమిటీలకు చైర్మన్లను నియమించింది. అయితే ఈనెల 17న బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రకటించిన విజయలక్ష్మిపై అయోమయం కొనసాగుతోంది. బీజేపీ నేతగా ప్రభుత్వం జాబితాలో పొందుపరిచినా ఆమె ఎవరో తెలియదని ఆ పార్టీ జిల్లా నేతలు వాపోతున్నారు. స్థానిక టీడీపీ నేతలు సైతం గందరగోళానికి గురవుతున్నారు. టీడీపీ నేతలకు తాము బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానాన్ని ఆశిస్తే ఇలా ముక్కుమొఖం తెలియని నేతను ప్రకటించడం ఏమిటని నిలదీస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ కమిటీలకు కూటమి ప్రభుత్వం చైర్మన్లను ప్రకటిస్తోంది. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి సిఫార్సు చేయాలని ఎమ్మెల్యేలకు, పార్టీ నియోజక వర్గ ఇంఛార్జిలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఎమ్మెల్యేల ప్రతిపాదనలకే ప్రాధాన్యతనిస్తూ ఈ పదవుల భర్తీ కొనసాగుతోంది. జిల్లాలోని పది మార్కెట్ కమిటీల్లో ఇప్పటికే ఐదు మార్కెట్ కమిటీలకు చైర్మన్లను నియమించింది. మిగతా 2పేజీలో

## నేటి నుంచి గండి క్షేత్రం

# శ్రావణ మాస ఉత్సవాలు

**పవిత్ర పాపాగ్నీ నది తీరాన గండి శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం**

**ప్రతి ఏటా అంగరంగ వైభవంగా శ్రావణ మాస ఉత్సవాలు**

**రాష్ట్రం నలుమూలల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు...**

**తేత్రాయుగం అనంతరం వసంత చార్యులైన స్వామి వారి భక్తుడు చిన్న గుడి నిర్మించి పూజలు**

**వేంపలి, చక్రాయపేట, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ జిల్లా, చక్రాయపేట మండల పరిధిలోని మారెళ్ళమడక గ్రామంలో పాపాగ్నీ నది తీరాన గండి శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం వెలిసింది. ఈ పవిత్రమైన పుణ్య క్షేత్రానికి రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుంటారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో జరిగే స్వామి వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. తేత్రాయుగంలో ..మిగతా 2పేజీలో



## బద్వేలులో నకిలీ పట్టాల

# ముఠా గుట్టురట్టు !



**పదిమంది నిందితులుఅరెస్టు**

**నకిలీ ఇంటి పట్టాలను, అనుబంధ పారాలు నకిలీ సిలను స్వాధీనం చేసుకున్న పోలీసులు..**

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని నకిలీ పట్టాలు తయారు చేసే ముఠాలను గుట్టు రట్టు చేసిన బద్వేల్ పోలీసులు. నకిలీ పట్టాల కేసులో పదిమంది నిందితులను శుక్రవారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. స్థానిక బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోని గత కొంత కాలం నుండి బద్వేల్ నియోజకవర్గంలో దొంగ పట్టాల విషయమై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు దొంగ పట్టాలుతయారు చేసే ముఠాను పట్టుకునేందుకు ప్రత్యేకంగా అర్బన్ సీఐ రాజగోపాల్ అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ జయరాం రెడ్డి ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి ..మిగతా 2పేజీలో

## బద్వేలులో నకిలీ పట్టాల ముఠా గుట్టురట్టు..!

(మొదటి పేజీ తరువాయి)

వారిపై నిఘ ఉంచి దొంగ పట్టాలు తయారుచేసి ముఠా సభ్యులను పది మందిని శుక్రవారం బద్వేల్ పట్టణంలోని రూపరంపేట శివాలయం వద్ద అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఎనిమిది మండలాలకు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలాలకు సంబంధించిన పట్టాలు భూములు సంబంధించిన పాసుబుక్కులు అనుబంధ పత్రాలు లను స్వాధీనపరుచుకున్నట్లు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. కొంతమంది రెవిన్యూ శాఖలో పనిచేసే ఉద్యోగుల సహకారముతో లబ్ధిదారులకు ఇచ్చిన ఒరిజినల్ పట్టాలకు సంబంధించిన బుక్కులో ట్యాంపరింగ్ చేసి వాటి స్థానంలో దొంగ పత్రాలను తయారు చేసిన లబ్ధిదారుల పేర్లను నమోదు చేయడం జరిగిందన్నారు. అసలైన పట్టాదారుడు వారి స్థలం దగ్గరికి వెళ్ళినప్పుడు నకిలీ పట్టాలు పొందిన వారు వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి వద్ద నుంచి వారికి సంబంధించిన పట్టాలను స్వాధీనపరచుకొని అధిక రేట్లకు విక్రయించేవారు. వివరాల్లోకెళ్తే మార్టోమా నగర్‌లో ఇంటి పట్టా విషయమై ఇరువురు వ్యక్తులు ఘర్షణ పడగా ఈ విషయమై బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు అర్బన్ సీఐ రాజగోపాల్ ఇరువురు బాధితుల వద్ద ఇంటి పట్టాలకు సంబంధించిన కాపీలను తీసుకొని వీటిలో ఒరిజినల్ ఏది నకిలీ పట్టాలు పరిశీలించి తెలపాలని గోపవరం మండల రెవెన్యూ కార్యాలయానికి పోలీసులు కోరగా ఈ విషయంపై గోపవరం మండలం రెవెన్యూ అధికారి త్రిభువన్ రెడ్డి ఇంటి నివాస పట్టాల రికార్డును పరిశీలించి వీటిలో నకిలీ పట్టాను ధ్రువీకరించి వారిపై కేసు నమోదు చేయాలని తెలుపగా వెంటనే బద్వేల్ అర్బన్ పోలీసులు నకిలీ పట్టాల విషయంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టి పట్టణంలో నకిలీ పట్టాలు తయారీదారుల ముఠాను గుట్టు రట్టు చేశారు. దొంగ పట్టాలు తయారు చేసే ముఠాకు సంబంధించి పది మంది నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. వీరిలో రెవిన్యూ శాఖలో పనిచేసే వీఆర్ఓ హస్తం ఉన్నదని అదేవిధంగా రెవిన్యూ శాఖలో పనిచేసే విఆర్ఏలు కూడా ఉన్నారని ప్రస్తుతం పదిమంది నకిలీ పత్రాలు తయారు చేసే వారిని గుర్తించి నకిలీ ముఠాలో దాసరి రత్నమ్మ పొట్టి ప్రసాద్ పొట్టి జయపాల్ రామానుజుల ఓబులేష్ పిల్లి భాస్కర్ మన్యం బాబురావు బత్తన రవిశంకర్ కాడి చిన్న సుబ్బయ్య షేక్ బాబ్జాన్ అన్నపురెడ్డి శ్రీనివాసులు పదిమంది సభ్యులు బద్వేల్ నియోజకవర్గంలోని రెవెన్యూ కార్యాలయాలకు సంబంధించిన నకలీ సీలు అదే విధంగా అధికారులకు సంబంధించిన 46 సీల్లు వ్యవసాయ దీనమోనా పత్రాలు 96 ఇంటి స్థలం డికెటి పట్టాలు 280 అనుబంధ పత్రాలు 28 పొజిషన్ సర్టిఫికెట్ 35 వ్యవసాయ భూమి అప్పగింత పట్టాలు కాళీ పత్రాలు 22 సీట్లు తయారు చేసే మిషన్ వస్తువులను వారి వద్ద నుంచి స్వాధీనపరుచుకున్నట్లు వారు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ రాజగోపాల్ రూరల్ సీఐ నాగభూషణం అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ జయరాం రెడ్డి హోంలీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ పట్టాలను తయారు చేస్తున్నారని ఆయన తెలిపారు. నకిలీ పట్టాలు తయారు చేస్తున్న 10 మందిని అరెస్టు చేసి మీడియా ముందు హాజరు పరచిన పోలీసులు. పరారీలో మరికొంతమంది ఉన్నట్లు వెల్లడించారు. అరెస్టు చేసిన వారి వద్ద నుండి నకిలీ పట్టాలు, అనుబంధ ఫారాలు, పాసుబుక్కులు, రెవిన్యూ అధికారుల సీళ్లతో పాటు మరికొన్ని వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా వారి ఇంటి పట్టాలకు సంబంధించి ఇబ్బందులకు గురి చేస్తుంటే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన యెడల అసలైన లబ్ధిదారునికి న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ రాజగోపాల్ యాదవ్, రూరల్ సీఐ నాగభూషణం, అర్బన్ ఎస్ఐలు సత్యనారాయణ, జయరాం రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎవరీ..విజయలక్ష్మి!

(మొదటి పేజీ తరువాయి)

కూటమి పార్టీల పొత్తు ధర్మాన్ని పాటిస్తూ బీజేపీ, జనసేనకు భాగస్వామ్యం కల్పిస్తూ పదవుల పంపిణీ సాగుతోంది. ఇందులో భాగంగానే జిల్లాలోని ఎర్రగుంట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానాన్ని బీజేపీకి కేటాయించారు. అయితే ఈనెల 17న రాష్ట్ర ప్రభుత్వం 66 చైర్మన్ స్థానాలకు చైర్మన్లను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో కడప జిల్లాకు సంబంధించి బద్వేల్ మార్కెట్ కమిటీకి అవకాశం కల్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బీజేపీకి చెందిన పి.విజయలక్ష్మిని నియమించినట్లు ప్రభుత్వం జాబితా విడుదల చేసింది. దీనికి జిల్లా నేతలు సంతోషించారు. అయితే ఇక్కడే ఇటు బీజేపీ.. అటు టీడీపీ నేతల్లో అయోమయం నెలకొంది. విజయలక్ష్మి ఎవరు అనేది బీజేపీ జిల్లా నేతలకు సైతం అంతుచిక్కడం లేదు. ఆమె గురించి ఆరా తీయడం మొదలు పెట్టారు. తమ పార్టీ క్రియాశీలక సభ్యుల్లో ఎవరు విజయలక్ష్మి లేరని ఆ పార్టీ నేతలు వాపోతున్నారు. ఇప్పటి వరకు ఆమె ఆచూకీ తెలియడం లేదు. తానే విజయలక్ష్మి అంటూ ఎవరు కూడా ముందుకు రాలేదు. మరోవైపు బద్వేల్ టీడీపీ నేతల్లో అసహనం కనిపిస్తోంది. తాము టీడీపీ నేతలకు బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానాన్ని కోరుకుంటే ఇలా బీజేపీకి కేటాయించడం ఏమిటని మండిపడుతున్నారు. టీడీపీ నియోజక వర్గ ఇంఛార్జీ రితేష్‌రెడ్డి, ఆ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కూడా దీనిపై పెద్దగా స్పందించడం లేదు. తమకేమి పట్టనట్లే వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకు దీనిపై మౌనంగానే ఉన్నారు. పార్టీ కోసం సుధీర్ఘకాలంగా పని చేస్తున్న నేతలకు మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానం దక్కుతుందని భావించిన టీడీపీ సీనియర్లకు ప్రస్తుత నియామకం మింగుడుపడటం లేదు. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు, సహకార సంఘాలకు చైర్మన్ పదవులన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, పార్టీ నియోజక వర్గ ఇంఛార్జీల సిఫార్సులపైనే భర్తీ జరుగుతోంది. ఈ క్రమంలో రితేష్‌రెడ్డికి తెలియకుండా కీలకమైన మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానాన్ని బీజేపీకి ఎలా కేటాయించరని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. పోనీ.. బీజేపీకే కేటాయించాల్సి వచ్చింది అనుకుంటే ఆ స్థాయి నేతలెవరు నియోజక వర్గంలో బీజేపీలో కనిపించడం లేదని టీడీపీ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రకటించిన విజయలక్ష్మి ఎవరో తెలియదు. స్వయంగా బీజేపీ నేతలే ఎవరీ విజయలక్ష్మి అంటూ వెతుకుతున్నారని టీడీపీ నేతలు ఎద్దేవ చేస్తున్నారు. ఆ పార్టీ క్రియాశీలక సభ్యులు ఎవరైనా విజయలక్ష్మి ఉంటే మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రకటించిన తరువాతైనా తెరపైకి రావాలి కదా? అంటున్నారు. విజయలక్ష్మి వ్యవహారంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డిని ఆరా తీయగా ఆమె ఎవరో తమకు తెలియదని చెబుతున్నారు. తమ పార్టీ జిల్లా నేతలు ఎవరు ఆమె పేరును ప్రతిపాదించలేదని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే దీనిపై టీడీపీ నేతలు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మరోవైపు బీజేపీ జిల్లా నాయకుడు బొమ్మన సుబ్బరాయుడు బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పోస్టును తమ సోదరుడు బొమ్మన విజయ్‌కు సాధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు బద్వేల్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఏదిఏమైనప్పటికీ బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకంపై ఆయోమకం కొనసాగుతోంది.

# 1న జమ్మలమడుగుకు సీఎం బాబు రాక

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1వ తేదీన.. జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రానికి రానున్నారన్నారు. అం దులో భాగంగా పెన్షన్ లబ్ధిదారుల కుటుంబాల ఇళ్ళవద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేస్తారన్నారు. పెన్షన్ దారుల కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ఇంటరాక్షన్ ఉంటుందన్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. కాగా ముఖ్య మంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు.

**కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు...**

ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ గ్రీవిన్స్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఈ మేరకు విధులు కేటాయించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, జిల్లాస్థాయి అధికారి ధర్మారావు, మెప్మా, డీఆర్డీఏ, డ్వామా పీడీలు కిరణ్ కుమార్, రాజ్యలక్ష్మి, అదిశేషారెడ్డి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**హెలిప్యాడ్, బహిరంగ సభ ప్రాంతాల్లో పర్యటన...**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1న జమ్మలమడుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారన్న సమాచారం అందడంతో.. ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లపై శుక్రవారం మధ్యాహ్నం జమ్మలమడుగు పట్టణంలోని పలు ప్రాంతాలను జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాటు కోసం ముందుగా క్యాంప్ బెల్ ప్రాంగణంలోని ఖాళీ మైదానాన్ని, అనంతరం ముద్దనూరు రోడ్డులోని అంబవరం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరిసరాల్లో ఖాళీ ప్రాంతాన్ని, ప్రభుత్వ జూ.కళాశాల పరిసరాల్లో రెండు కాళీ మైదానాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువుగా ఉన్న స్థలం, ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాటు కోసం.. జమ్మలమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న ఖాళీ మైదానాన్ని పరిశీలించిన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువనాయకులు భూపేష్ రెడ్డి, కె.ఎమ్.సి. కమిషనర్ మనోజ్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, డిఎస్పీలు, ఏపీఎస్పీ డిసిఎల్, ఆర్డబ్ల్యుఎస్, పీఆర్, ఎస్ఎస్ఏ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గండి క్షేత్రం శ్రావణ మాస ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీరాముడు అరణ్యవాసం చేస్తున్న సమయంలో సీతాదేవిని రావణుడు అపహరిస్తాడు. రామలక్ష్మణులు సీతాదేవి అన్వేషణలో దండకారణ్యం నుండి గండి క్షేత్రం మీదుగా రావడం జరుగుతుంది. అప్పటికే వాయుక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన గండి క్షేత్రంలో వాయు దేవుడు తపస్సు చేసుకుంటూ ఉండేవాడు. రామలక్ష్మణులకు ఆహ్వానం పలికి తన ఆతిథ్యం స్వీకరించమని వేడుకొనగా, రావణవధ అనంతరం తిరుగు ప్రయాణంలో కోరిక తీరుస్తామని శ్రీరాముడు వాగ్దానం చేశాడు. అయోధ్యకు తిరిగి వస్తున్నప్పుడు వాయు దేవుడు గండిలోని రెండు కొండలకు బంగారు తోరణం నిర్మించి శ్రీరామునికీ స్వాగతం పలికాడు. రావణాసురినిపై తన విజయానికి మూల కారణమైన వీరాంజనేయుని తన బాణపు కొసతో కొండశిల మీద చిత్రించాడు. చిత్రం చివరి దశలో లక్ష్మణుడు వచ్చి కాలహరణం సంగతి గుర్తు చేయగా ఆ తొందరలో శ్రీరాముడు ఆంజనేయుని చిత్రం ఎడమ చేతి చిటికెనవ్రేలు విడదీయకుండా వెళ్లిపోయాడు. ఆ చిత్ర రూపమే శ్రీవీరాంజనేయ స్వామి విగ్రహంగా విరాజల్లుతుంది. ఈ విధంగా గండి క్షేత్రం ఏర్పడింది. త్రేతాయుగం అనంతరం వసంత చార్యులైన స్వామి వారి భక్తుడు చిన్న గుడి నిర్మించి పూజలు చేయడం ప్రారంభించాడు. తదనంతరం వ్యాసరాయలనే శిల్పా చార్యుడు ఆ రేఖా చిత్రాన్ని విగ్రహంగా మార్చేందుకు ఉలితో చెక్కుతుండగా స్వామి ఎడమ చేతి చిటికెనవ్రేలు విడదీసే క్రమంలో రక్తం ధారలుగా ప్రవించింది. శిల్పాకారుడు గమనించి పునః ప్రతిష్ట చేయడం జరిగిందని చరిత్ర చెబుతుంది.




**ఐదు శనివారాలు ప్రత్యేక పూజలు, అన్ని ఏర్పాట్లు పూర్తి:**

శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించి గండి క్షేత్రానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నాం. భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేశాం. తాగునీటి వసతి, స్నానాదులు ఆచరించేందుకు షవర్లు, ఆహ్లాదం కొరకు సాంస్కృతిక కార్యక్రమాలు పటిష్టమైన క్యూలైన్, భోజన సదుపాయం ఏర్పాటు చేశాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉన్నారు. అలాగే విఐపి పాసులు పొందినవారు తప్పకుండా చెప్పిన నిర్దిష్ట సమయంలోనే స్వామి వారి దర్శనానికి రావాలని గండి శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం, పాలక మండలి చైర్మన్, కావలి క్రిష్ణతేజ, గండి శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం, సహాయ కమిషనర్ జె. వెంకట సుబ్బయ్య కోరారు.

NAME CHANGE

I, TALLAMAPURAM SUHASINI, W/o. VANIPENTA NAGENDRA PRATAP, R/at 1/1825-5, Gandhi Nagar, Opp: P.F. Office, YSR Dist, AP. Have changed my name from VANIPENTA SUHASINI (Old Name) to TALLAMAPURAM SUHASINI (New Name).

# రైతుల విషయంలో రాజకీయాలు వద్దు

**రాజకీయాల కోసం వైసిపి దిగజారుడు ఆరోపణలు మానుకోండి - పులివెందుల సీనియర్ టిడిపి నేత వెంకట్రామిరెడ్డి**

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** రైతుల విషయంలో రాజకీయాలు చేయవద్దు అని,రాజకీయాల కోసం వైసిపి దిగజారుడు ఆరోపణలు మానుకుంటే మంచిదని పులివెందుల సీనియర్ టిడిపి నేత వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డు వైసిపి అభివృద్ధి చేశారని చెప్పారు. పులివెందుల మార్కెట్ యార్డ్‌లో దళారులు ఉన్నారని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఆరోపించారు. 2019-24 మధ్య చీని ధరలు పతనమైతే మీరు ఏం చేశారు.గతంలో పులివెందులలో అరటి ధరలు ఎందుకు పడిపోయాయో అందరికీ తెలుసు..కూటమి ప్రభుత్వంలో అరటి ధర 32 వేల వరకు వచ్చింది. ఇప్పటికి 22 వేలతో కొనసాగుతుంది. గతంలో ఎందుకు అరటి ధరలు పతనం అయ్యాయి. ఇప్పుడు ఎందుకు మంచి రేటు పలుకుతోంది. కారణం పులివెందుల లో అందరికీ తెలుసు, వాతావరణ పరిస్థితుల వల్ల ఇప్పుడు చీని ధర తగ్గింది.రైతుల విషయం లో రాజ కీయాలు వద్దు, రైతుల అభివృద్ధి కోసం ఎవరు సలహాలు చెప్పినా తీసుకుంటాం, రాజకీయాల కోసం వైసిపి దిగజారుడు ఆరోపణలు చేయకండి, వైసిపి నేతల వల్లే కోల్డ్ స్టోరేజ్ కు టెండర్లు ముందుకు రావడం లేదు,రెండు రోజుల క్రితం మున్సిపల్ చైర్మన్ చేసిన వినతులను ఆహ్వానిస్తాం.పులివెందుల మున్సిపాలిటీలో అధికారులు లేరని చెప్పారు, అన్ని శాఖల అధికారుల కొరత పై ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్తాం, మీకు చేతనైతే పులివెందుల అభివృద్ధి సహకరించండి లేదా మేము చేయబోతున్న అభివృద్ధిని చూసి నేర్చుకోండి అని హితవు పలికారు.



## హరిహర వీరమల్లు విజయంతో జన సైనికుల సంబరాలు



**కడపటౌన్ మేజర్‌న్యూస్:** జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఘనవిజయం సాధించిన సందర్భంగా కడప జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో కడప రాజా థియేటర్‌లో బాణసంచా కాల్చి భారీ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్న మెగా అభిమానులు, జనసైనికులు. ఈ సందర్భంగా కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పండ్రా రంజిత్ కుమార్, కడప జనసేన నాయకులు తుంగా రమణయ్యలు మాట్లాడుతూ హరిహర వీరమల్లు చిత్రం మెగా అభిమానులకు విందు భోజనంలా ఉందన్నారు. ధర్మం కోసం పవన్ కళ్యాణ్ పోరాటాలు, చిత్రం క్లైమాక్స్ అద్భుతంగా ఉందని కొనియాడారు.ఈ కార్యాలయంలో కడప నగర అధ్యక్షుడు బొరెడ్డి నాగేంద్ర, శేషు రాయల్, చైతన్య, గణేష్, శ్రీకాల ప్రవీణ్, బ్రహ్మం నాయక్, బాలునాయక్, సుధీర్ నాయక్, గోపాల్ నాయక్, సాయి కృష్ణ ఆచారి, వెంకట్, శ్రీను, శ్రీకాంత్, శ్రీనాథ్, సాయి, సాబీర్, నవీన్, జయదేవ్, రామకృష్ణ, తరుణ్, మస్తాన్ చెర్రీ, బాబ్జి, హేమంత్ పాల్గొన్నారు.

## రత్నాచల ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాస మహోత్సవాలు



**పులివెందుల, వేముల, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం, వేముల మండలం, కనంకింద కొట్టాల గ్రామ సమీపాన గల పవిత్రమైన శేషాచల పర్వతాలలోని " కదిరి ఘాట్" నందు వెలసిన శ్రీ రత్నాచల ఆంజనేయస్వామి సన్నిది యందు స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర శ్రావణ మాసం జూలై 25 వ తేది నుండి ఆగస్టు 23 వ తేది వరకు శ్రావణ మాస ఉత్సవములు నిర్వహించేందుకు వేద పండితులు నిర్ణయిచినారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ప్రతి శనివారం మంగళవారము స్వామివారికి సాంప్రదాయ బద్ధంగా అభిషేకాలు ఆకు పూజా ప్రత్యేక పూజ కైకర్యాలు మహా నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలు భజన కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరుగునని ఈ శ్రావణ మాస ఉత్సవాలకు భక్తజనులు తప్పక విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి, స్వామి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. శ్రావణ మాస విశేషమైన రోజులు శని మంగళవారాల రోజులలో అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## డ్రైనేజి కాలువ పనులకు భూమిపూజ చేసిన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పరిధిలోని గోపవరం పంచాయితీ భగత్ సింగ్ కాలనీ 3వ వీధిలో కాలువలు దెబ్బతిని మురికినీరు రోడ్లపైకి వచ్చి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఉన్నాయనే విషయం తెలుసుకొని నూతనంగా కాలువ పనులను ప్రారంభించాడానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరి రామకృష్ణ, నాయకులు ద్వారాకచర్ల రాఘవరెడ్డి, తాటి శ్రీను, అల్తాప్, పల్లె గురివిరెడ్డి, దానియేలు, గౌస్ పీర్, ఐనాయతుల్లా, సుధాకర్ యాదవ్, లక్ష్మీరెడ్డి, కుళ్ళశ్రీనూ, కొండయ్య వెంకటరాముడు ఈశ్వరరెడ్డి, ఓబుళరెడ్డి, ఆజిమ్ సత్యమయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వర్షం రాకతో మినుము పంట రైతులకు ఊరట



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని దాదాపు 3500 ఎకరాలపైగా మినుము పంట సాగుచేసిన రైతన్నలు గత రెండు రోజుల నుంచి పడుతున్న వర్షాల వల్ల రైతన్నకు కొద్దిగా ఊరట లభించింది అదేవిధంగా మండలంలో సాగుచేసిన మొక్కజొన్న టమోటా ఉల్లి వరి మిగతా పంటలకు ఈ వర్షం వల్ల రైతన్నలకు చాలా ఉపయోగపడిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నూర్ బాష్ దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

**టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్**



**చెన్నూరు,మేజర్‌న్యూస్:** మంత్రిమండలిలో నూర్ బాషా దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడం హర్షనీయమని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా సీయం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మన్నూరు అక్బర్ తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నూర్‌భాషాలైన దూదేకుల కులస్తులకు ఈ కార్పొరేషన్ ద్వారా గౌరవం లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలను అభివృద్ధి, సంక్షేమం,పెట్టు బడులు తద్వారా ఉద్యోగ అవకా శాలు, ఎలక్ట్రానిక్స్ తయారీ,లె అవుట్లు క్రమ బద్దీకరించి,చట్ట సవరణలు నూర్ బాష్ దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రి మండలిలో చర్చ జరగడం శుభ పరిణామన్నారు. దూదేకుల వారిలో పేదరికం ఎక్కువగా ఉందని వారు ఆర్థికముగా వెనుకబడి అంతులేని నిస్సాయత స్థితిలో ఉన్నారని తెలిపారు. టెక్నాలజీతో యంత్రాలు రావడంతో దూది పరుపులు చేత్తో తయారు చేసే విధానం లేకపోవడంతో ఇంకా పేదరికంతో ఉన్నారని అట్టివారికి నూరబాష్/దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో దూదేకుల వారు 30 లక్షల జనాభా పైన ఉన్నారని వారిని గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీ పార్టీదని. దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇబ్బందుల్లో ఉన్న వారిని గుర్తించి వారిలోని నైపుణ్యాన్ని గుర్తించి వివిధ రకాల రుణాలు మంజూరు చేపిస్తామని తద్వారా ఆర్థికంగా క్రమక్రమంగా నిలదొక్కుకుంటారని ఆశ భావం వ్యక్తం చేశారు. ప్రజలకు న్యాయం జరగాలంటే చంద్రబాబు పాలనతోనే అన్నారు. దూదేకుల వారి కోసం దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంపై డివిజనల్ స్థాయిలో శిక్షణ కార్యక్రమం



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రం సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం పైన మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి అధ్యక్షతన రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఏడిఏ మాట్లాడుతూ గ్రామస్థాయి సిబ్బంది ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని మరియు ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.ఆదిరెడ్డిపల్లె యూనిట్ పరిధిలో ఓబయ్య పొలం నందు ఘనజీవామృతం, ద్రవ జీవామృతం, విత్తన గుళికలు నీమాస్త్రం తయారుచేసి ఉపయోగాలను ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి తెలియజేయడం జరిగింది. అనంతరం బయో రీసెర్చ్ సెంటర్లోని ఉత్పత్తులను సందర్శించడం జరిగింది. అనంతరం ఏవో బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమిలో సేంద్రియ కర్బనం అధికంగా పెరుగుతుందని భూమిలో ఉపయోగకరమైన సూక్ష్మజీవులు పెరుగుతాయని సారవంతమైన నేలను తరువాతి తరాలకు అందించాలని రసాయనిక ఎరువుల వినియోగం వలన కలిగే నష్టాలను గురించి తెలియజేశారు. మరియు వివిధ రకాల సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి కూలంకుషంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎం.టి కృష్ణారెడ్డి, చెన్నయ్య ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. మరియు డివిజన్‌లో గల రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గండికి చేరుకున్న యర్రగుంట్ల మహా పాదయాత్ర

**ఎర్రగుంట్ల నుంచి సుమారు 300 మంది పైగా భక్తులతో పాదయాత్ర దిగ్విజయం**

**భక్తి కీర్తనాలతో కోలాట భజనలతో సాఫీగా సాగిన గండి పాదయాత్ర**




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** శ్రావణ మాసం మొదటి వారం పురస్కరించుకొని ఎర్రగుంట్ల పట్టణం నుంచి తిరుపతి పాదయాత్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గండి మహా పాదయాత్ర సాయంత్రానికి పాదయాత్ర బృందం గండికి చేరుకుంది. తెల్లవారుజామున 5 గంటలకు ఎర్రగుంట్ల పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న క్రాంతి నగర్ లోని శ్రీ రామాలయం వద్ద నుంచి గండి మహా పాదయాత్ర ప్రారంభమైంది . ఈ పాదయాత్రలో సుమారు 300 మంది పైగా భక్తజనాలు పాల్గొన్నారు. పాదయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ అన్ని మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు తిరుపతి పాదయాత్ర సేవాసమితి వారు దగ్గరుండి నిర్వహించారు. ఉదయం కడప రోడ్డు నుండి కోలాటం భక్తి కీర్తనలతో చెక్కభజనలతో పాదయాత్ర ప్రారంభమై వేంపల్లి రోడ్డు వరకు సాగి అక్కడి నుంచి భక్తులు పాదయాత్రను దిగ్విజయంగా నిర్వహించారు. పాలగిరి క్రాస్ రోడ్డు వద్ద మధ్యాహ్నం భక్తులకు కాశీనాయన దేవస్థానం వద్ద దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయము పెద్దనపాడు గ్రామంలో ఎల్ జీ ఆర్ కుటుంబీకులు పాదయాత్ర భక్తులకు టిఫిన్ సదుపాయం అందించారు. అనంతరం అక్కడి నుంచి ప్రారంభమైన పాదయాత్ర వేంపల్లి పట్టణంలో క్రాస్ రోడ్డు నుంచి భక్తి కీర్తనలతో చెక్క భజనలతో పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ వేంపల్లె నుంచి గండికి పోయే మార్గ మధ్యంలో ఓ పెట్రోల్ బంకులో దాతలు రాత్రి డిన్నర్ వసతిని అందించారు. పాదయాత్రలో మహిళా భక్తులకు తిరుపతి పాదయాత్ర సేవా సమితి వారు ప్రత్యేక సదుపాయాలను అందించారు.

# పులివెందుల మార్కెట్ యార్డ్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మార్కెట్‌లో ఏజెంట్ గా పని చేయాలి కానీ ఇది మీ సొంత వ్యాపారం కాదు... ఏజెంట్లను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ – రైతులు కష్టపడి పండించిన పంటకు ప్రతిఫలం అందాలి.. – ఈనెల లోనే ఈ- నామ్ వ్యవస్థను ఈ మార్కెట్ యార్డ్ నందు తీసుకువస్తాం 100% గ్రేడింగ్ జరగాలి – పారదర్శకత తో వ్యాపారం జరగాలి రైతులను సంఘటితం చేసి... సంఘాలు చేయండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**పులివెందల మేజర్‌న్యూస్ :** రైతులు తాము పండించిన ఉత్పత్తులను మరింత మెరుగైన ధరలకు విక్రయించేందుకు ఈ – నామ్ (జాతీయ వ్యవసాయ మార్కెట్) వ్యవస్థలో అవకాశం ఉంటుందని ఈ దిశగా పులి వెందుల మార్కెట్ యార్డ్‌లో ఈ నెలలోనే ఈ-నామ్ వ్యవస్థను తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా పులివెందుల మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ చేసి చీనీ రైతులతో ఈ పంటకు అందుతున్న ధరలు, మార్కెట్ లో ఎదుర్కొంటున్న సమస్యలు, సంబంధిత అంశాలపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించే చీని పంట సంవత్సరంలో రెండు దపాలు మాత్రమే చేతికి అందుతుందని అలాంటి పంటకు సరైన ధర అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రైతులు పండించే పంటకు గ్రేడింగ్ చేసేందుకు రైతులతో సమావేశాలు నిర్వహించి వారిని సంఘటితం చేసి ఎఫ్ఈఓ లను ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పులివెందుల మార్కెట్ యార్డ్ నందు ఇప్పటివరకు గ్రేడింగ్ చేయకపోవడం. ఇతర జిల్లాలలో, ఇతర రాష్ట్రాలలో చీని పంట ధరలను ప్రదర్శించకపోవడం, కంప్యూటరైజ్ చేయకపోవడం, సంబంధిత అంశాలకు సంబంధించి మార్కెట్ అధికారులపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. హమాలీలకు ఎంత ఖర్చువుతుంది? రైతులకు నగదును ఆన్‌లైన్ ద్వారా, లేదా క్యాష్ రూపంలో అందిస్తున్నారా? పారదర్శకత రాకపోతే బయట నుండి ట్రేడర్లు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి.. కమిషన్ ఏజెంట్లు నియమ నిబంధనలకు లోబడి పని చేయాలే కానీ సొంత వ్యాపారం అనుకొని చేస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. మార్కెటింగ్ శాఖకు సంబంధించి సెక్రటరీ ఏం పని చేస్తున్నాడు? పనిచేయకపోతే జీతం కట్ చేస్తామని ఎవరి పని వారు బాధ్యతగా నిర్వర్తించాలి. అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మార్కెటింగ్ అధికారులతో మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు. పులివెందుల మార్కెట్ యార్డ్ అతి పెద్ద మార్కెట్



యార్డ్ అని ఈ నెల నుండి ఈ మార్కెట్ నందు ఈ – నామ్ వ్యవస్థను తీసుకొని వచ్చి ఆన్లైన్ ద్వారా వ్యాపారం జరిగేలా ఇతర జిల్లాలు ఇతర రాష్ట్రాలలో చీనీ పంట ధరలను డిజిటల్ సైన్ బోర్డుల ద్వారా ప్రదర్శించేలా వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వంద శాతం గ్రేడింగ్ చేయడం ద్వారా నాణ్యమైన పంటకు మెరుగైన ధర అందేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయనన్నారు .పారదర్శకతతో వ్యాపారం చేయడం ద్వారా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి ట్రేడర్లు వచ్చి కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతారన్నారు. ఈ దిశగా మార్కెటింగ్ శాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రధానంగా రైతులను సంఘటితం చేసేందుకు వ్యవసాయ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, మార్కెటింగ్ శాఖ డిడి లావణ్య,ఏడి ఆజాద్ సంబంధితశాఖలఅధికారులు, రైతులు, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# గండి శ్రావణ మాస ఉత్సవ కమిటీ ఏర్పాటు

**టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు వేంపల్లె మండలం టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. ఆ మేరకు శుక్రవారం దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్సవ కమిటీ పత్రాన్ని విడుదల చేశారన్నారు. శ్రావణ మాస ఉత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేందుకు ఈ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయ మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, గణపతి రెడ్డి, వెంకట శివ, రామస్వామి, నిహారిక, రామచంద్రారెడ్డి, ఎద్దుల రామ తులసి, జయలక్ష్మిదేవి, నారాయణ రెడ్డి, చలపతి, నాగ మల్లయ్యలను ఈ కమిటీలో నియమించారు. ఈ సందర్భంగా ఏపి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, బిటెక్ రవి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. గండి క్షేత్రానికి విచ్చేసే భక్తులకు దేవస్థాన అధికారులతో పాటు తమ కమిటీ సభ్యులు సేవలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహమ్మద్, డక్కారమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**డిఎస్డీడిఓ జగన్నాథ రెడ్డి**



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ వారు శుక్రవారం తేదీన డాక్టర్ వైయస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ నందు పెన్నా జోనల్ స్థాయి జూనియర్ బాలికల ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించిందని తెలియజేశారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా డాక్టర్ వైయస్ ఆర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డిఎస్డిఓ జగన్నాథ రెడ్డి ,సత్య సాయి వర్సెస్ కడప జట్ల మధ్య జరిగిన మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ పోటీలలో కడప, సత్య సాయి అన్నమయ్య జిల్లాల జట్లు పాల్గొన్నాయి. ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన ఈ పోటీలను ఏపి ఎఫ్ ఏ జనరల్ సెక్రటరీ ఎం డేనియల్ ప్రదీప్, కడప ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మామిడి సుధీర్ , డాక్టర్ వైయస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ ఫుట్‌బాల్ కోచ్ హరి , స్పోర్ట్స్ స్కూల్ కోచ్ లు, ఫిజియో ఇతర సిబ్బంది ఈ పోటీలను ఎంతో విజయవంతంగా నిర్వహించారని తెలిపారు.

# మందు దొరికినంత ఫ్రీగా యూరియా దొరకడంలేదు

**మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి**

**మైదుకూరు మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో మందు దొరికినంత ఫ్రీగా యూరియా దొరకడం లేదని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం మైదుకూరు వైస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మందుపైన ఎవరైనా నోరెత్తితే కేసులు బనాయించి లోపల వేయడం జరుగుతుందన్నారు. అలా ఒకరు ఇద్దరు కాదని వైసీపీ నాయకులకు కార్యకర్తలకు ఎవరికి కేసుల నుండి మినహాయింపు ఇవ్వలేదన్నారు. అధికారం శాశ్వతం కాదనె విషయం అధికారులు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. అచ్చంనాయుడు ఆడబిడ్డనిధి ఇవ్వాలంటే ఈ రాష్ట్రాన్ని అమ్మాలని అనడం పరిపాలన చేతకానితనానికి నిదర్శనమన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారన్నారని, వైస్సార్సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా కావలసిన కాడికి అందజేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ వాలంటీర్లు పంచే వారిని కానీ ఇప్పుడు వాలంటీర్ల పని చంద్రబాబు నాయుడు చేస్తున్నారన్నారు. ఎవరో చేయాల్సిన పనిని సీఎం చేస్తున్నారని ఏ పని లేకపోవడం వలన కనీసం ఈ పనైనా చేద్దామన్న ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రావడం సంతోషమన్నారు. వైసిపి ప్రభుత్వం పేద ప్రజలకు 2లక్షల 60 వేల కోట్లు పంచి పెట్టింది వాస్తవం కదా అని చంద్రబాబు నాయుడును అడిగారు. కూటమి పాలన వచ్చినప్పటి నుండి 1లక్ష 85 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారని ఆడబ్బు ఏమిచేసారో ప్రజలకు తెలపా



లన్నారు. వైసీపీ హయాంలో కట్టిన సచివాలయాలు, హెల్త్ క్లినిక్ లు, రైతు భరోసా కేంద్రాలు కనపడటం లేదా అని ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ కు యూరియా దొరకడం లేదని ప్రైవేట్‌గా కొందామంటే అధిక ధరతో పాటు ఒక యూరి యా బస్తాకు బదులు ఏదో ఒక వస్తువు కొనాలని ముడిపెడుతున్నారన్నారు. రైతు సంతోషంగా ఉండాలంటే ఒక వైస్సార్ ప్రభుత్వం లోనె నని గుర్తు చేశారు. తొందరలోనే రైతులు కూటమి నాయకులమీద, అధికారుల మీద తిరగబడే రోజులు వస్తాయని అన్నారు. చంద్రబాబును గద్దె దించడానికి ప్రజలు రెడీగా ఉన్నారన్నారు. మా ప్రభుత్వంలో అన్నివర్గాలకు ప్రభుత్వ పథకాలు అందించామని కాని కూటమి ప్రభుత్వం ఈ 14నెలలు వైస్సార్సీపీ వారిపైన కక్షసాధింపు చర్యలు చేసిందే తప్ప ఒక అభివృద్ధి కార్యక్రమం చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు కె. సి. లింగన్న, ఎం. ఆర్.ఫ. సుబ్బయ్య, మునిసిపల్ వైస్ ఛైర్మెన్ మహబూబ్ షరీఫ్, గాళ్ళవాళ్ళపల్లి నరసింహారెడ్డి మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుందూకు భారీగా వరదనీరు

**ఆనకట్ట నుండి 13300 క్యూసెక్కుల నీరు**



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీరు వల్ల జిల్లా సరిహద్దులోని రాజోలు ఆనకట్ట నుండి కుందూనదికి 13300 వేల క్యూసెక్కులు నీటి ప్రవాహం ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. షాక్నంద్యాల జిల్లా పరిధిలోని సంత జూటూరు పికప్ ఆనకట్ట నుండికుందూ నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది గత రెండు రోజుల క్రితం కుందూనదిలో7200 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండగా శుక్రవారం సాయంత్రం నదిలోభారీగా వరద నీరు ప్రవహిస్తోంది ఈ ప్రాంతం నుంచి వెళ్తున్న కుందూనది అది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద పెన్నా నదిలోకి 15670 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నట్లు ఇరిగేషన్ అధికారుల నుంచి సమాచారంఈవరద నీరంతా నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టుకు చేరుతుంది కుందూ నదికి సమృద్ధిగా వరద నీరు ప్రవాహం ఉండడంతో పరివాహక ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా కెసి ప్రధానకాలువకు 300 క్యూసెక్కులు చాపాడు చానల్ కు 100 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంది.

# అంబకపల్లి గ్రామంలో పల్లెనిద్రలో సీఐ ఎన్.వి. రమణ

**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలం లో అంబకపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ ఆదేశాల మేరకు విలేజ్ పల్లె నిద్రలో భాగంగా పులివెందుల రూరల్ సిఐ ఎన్ వి రమణ అంబకపల్లి గ్రామంలో పల్లె నిద్రలో భాగంగా సిఐ మాట్లాడుతూ ఫ్యాక్షనిజంతో మీ భవిష్యత్తు మరియు మీ పిల్లల భవిష్యత్తు మనసులో పెట్టుకొని ఈ ఫ్యాక్షనిజాన్ని వదిలేసి వ్యవసాయం చేసుకుంటూ గడపాలని ఆయన వివరించారు. అలాగే మైనర్ బాలికలకు బండ్లు బైకులు ఇవ్వడం చట్టరీత్యా నేరం అలాగే మట్కాజూదం, గంజాయి, సారా, బెల్ట్ షాపులు, ఇలాంటి వాటిపై ఉక్కు పాదం మోపుతామని చట్టరీత్యా ఇలాంటి నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ గ్రామస్తులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగాల రైటర్ రాజు, మరియు వారి సిబ్బంది కలసి పల్లెనిద్రలో పాల్గొన్నారు.



# కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

## ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కూటం ప్రభుత్వం - ప్రజా దర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ప్రజా దర్బార్ కార్యక్రమాలలో కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం తన నివాసం వద్దకు వచ్చిన నాయకులు,కార్యకర్తలు, మహిళలను ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికై సంబంధిత అధికారులతో పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడి పరిష్కార మార్గానికి మార్గం చూపారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రం తిరోగమనంలో ఉందన్నారు. పరిపూర్ణంగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేయలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని,సమయం వచ్చినప్పుడు ఓట్లతో తగిన బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని,రోజు రోజుకు కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగిపోతోందని చెప్పారు. తెలుగు రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా సంక్షేమ అభివృద్ధి చేయాలంటే ఒక్క జగన్మోహన్ రెడ్డి తోనే



సాధ్యమవుతుందని, రాబోవు రోజుల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వాన్ని చరమగీతం పాడి ఇంటికి పంపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రతి వైసిపి కార్యకర్త నాయకులు ఎవరు అధైర్యపడవద్దని వైసిపి పార్టీ జగన్మోహన్ రెడ్డి అండగా నిలుస్తారని , ప్రతి కార్యకర్త నాయకులకు ప్రజలకు ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు నిషేధించాలి

ప్రతి ఒక్కరు కాలుష్య నివారణకు బాధ్యతగా పనిచేయాలి

పురపాలక కమిషనర్ రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలని కమిషనర్ రాముడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పులివెందుల పట్టణ పరిధిలోని పలు షాపులపై కూరగాయల మార్కెట్ నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాముడు మాట్లాడుతూ వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలతో కలిసి శుక్రవారం కూడా ఉదయం పలు టీ మరియు కాఫీ షాపులను తనిఖీ చేయడం జరిగిందని,.నాణ్యమైన ఐ.ఎస్.ఐ.మార్క్ కలిగిన టి మరియు కాఫీ పొడులనే వాడాలని షాపు యజమానులకు సూచించారు.అంతేకాక టీ షాపుల యందు ప్రజారోగ్య హానికరమైన పేపర్ గ్లాస్ లను ఉపగించరాదు అన్నారు. అనంతరం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు కూరగాయల మార్కెట్ నందలి అంగళ్ల యందు తనకీ చేసి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తున్న దుకాణాలకు మా దృష్టికి వస్తే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి సామర్థ్యం పెంచి చెరువులను, చెక్ డ్యామ్‌లకు నింపాలి

జలవనరుల శాఖ అధికారులతో చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో చెరువులను,చెక్ డ్యామ్ లకు నీటి సామర్థ్యం పెంచి నింపాలని జలవనూరుల శాఖ అధికారుల తోతుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పీబీసీ హెడ్ రెగ్యులేటర్ వద్ద పీబీసీ రైట్ కెనాల్,లైఫ్ట్ కెనాల్ ను జలవనరుల శాఖ అధికారులతో కలిసి పరిశీలించిన తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి . ఈలి సందర్భంగా మాట్లాడుతూ పీబీసీ రైట్ కెనాల్,లెఫ్ట్ కెనాల్ కు నీటి సామర్థ్యం పెంచి నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులను,చెక్ డ్యామ్ లను నింపాలని జలవనరుల శాఖ అధికారులను ఆదేశించిన మారెడ్డి జోగిరెడ్డి,ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, జలవ నరుల శాఖ అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ చిన్నప్ప జన్మదిన వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప జన్మదిన వేడుకలను వైయస్ మధు రెడ్డి ఫామ్ హౌస్ లో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా నాయ కులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ చిన్నప్ప ఇలాంటి జన్మదిన వేడుకలు భగవంతుని ఆశీస్సులతో మరెన్నో జరుపుకోవాలని, రానున్న రోజులలో జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి ఆశీస్సులతో మరెన్నో ఉత్తమ పదవులు పొంది ప్రజాదరణ పొందాలని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, హఫీజ్, కౌన్సి లర్ కిషోర్, నూరుల్లా ,రసూల్, రఫీ, పవన్ దేవేంద్ర, ఎల్లారెడ్డి తది తరులు పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పివిఎన్ మాధవ్ పర్యటన విజయవంతం చేద్దాం

– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివీఎన్ మాధవ్ జిల్లా పర్యటనను విజయవంతం చేద్దామని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా తిరుమల తొలి గడప కడప నుండి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన ప్రారంభించడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. ఈ పర్యటనలో బిజెపి జెండా, కూటమి పార్టీల అజెండాతో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తారన్నారు. అలాగే కూటమి ధర్మాన్ని పాటిస్తూ పార్టీ బలోపేతానికి యాత్ర చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా హరిహర వీరమల్లు చిత్రంపై విష ప్రచారం తగదన్నారు. ఒక వీరుని చరిత్ర ఆధారంగా తన గొప్పతనాన్ని ప్రజలకు తెలిసేలా సినిమా తీసారని, ఒక మతాన్ని కించపరిచేందుకు కాదన్నారు. ఏపి డీసిఎం కు ప్రజల్లో నుంచి వస్తున్న ఆదరణను ఓర్వలేక వైకాపా, కాంగ్రెస్, సిపిఐ పార్టీలు, లౌకికవాదులు విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంతుసుమన్, సునీల్, చరణ్, శ్రీనివాసులు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువకుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డిని విజయవాడలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారంమర్యాదపూర్వకంగా పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ షర్మిల రెడ్డి తో పలు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి మాట్లాడుతూ పులివెందుల నియోజ కవర్గంలోని పలు సమస్యలపై వైఎస్ షర్మిలారెడ్డి తో నియోజకవర్గ ఇన్చార్జ్ ద్రువ కుమార్ రెడ్డి చర్చించారు. ముఖ్యంగా పులివెందుల మెడికల్ కాలేజీ, వేంపల్లిలో ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులతో పాటు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆమె పలు సూచనలు చేసినట్లు తెలిసింది. నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు పరిష్కారం కాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేక ద్వారా నియోజకవర్గ సమస్యలను తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

# బూత్ స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేస్తాం

- రేపు బిజెపి నూతనరాష్ట్ర అధ్యక్షులు జిల్లా పర్యటన - ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి చేస్తుంది - రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా సామాన్య కార్యకర్తకు అండగా ఉండేందుకు రేపు ఆదివారం జిల్లా కేంద్రంలో కడప లొ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటించడం జరుగుతుందని, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులో బిజెపి రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు ఆరవేటి హరికృష్ణ తో కలిసి బిజెపి మాజీ అధ్యక్షులు, మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ దేవదేవుడైన తిరుమల వెంకటేశ్వర స్వామి తొలిగడప కడప నుంచి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి. వి. యన్, మాధవ్ బిజెపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత రాయలసీమలో కడప నుంచి మొట్టమొదటిసారిగా అధ్యక్షులు పర్యటిస్తున్నందున ఉత్సాహంతో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు సమావేశాన్ని విజయవంతం చేయాలని శశి భూషణ్ రెడ్డి పిలుపునిచ్చారు. రాబోయే 2029 ఎన్నికల నాటికి పోలింగ్ బూత్ స్థాయి నుంచి బిజెపిని బలోపేతంమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వికసిత భారత్, వికసిత ఆంధ్ర గా పని చేస్తుందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సంక్షేమం లోటు పడిందని, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందుంది అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 15 వేల కోట్లు, అమరావతి రాజధానికి 11 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్నిర్మాణానికి 1100 కోట్లు, విడుదల చేసింది అన్నారు. జాతీయ రహదారులు నిర్మాణంలో సర్వేగంగా అభివృద్ధి



జరుగుతుందని తెలిపారు. పులివెందుల, కమలాపురం, మైదుకూరు, బద్వేల్ నియోజకవర్గం మీదుగా 18 వేల కోట్ల నిధులతో జాతీయ రహదారి నిర్మాణం చేపట్టామని తెలిపారు. కడప రేణిగుంట రహదారికి 32 కోట్లు నిధులు మంజూరయ్యాయి అని తెలిపారు. కడప విమానాశ్రయం, రైల్వేటేషన్ లకు ఎన్డీఏ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. కడప జిల్లాను హార్టికల్చర్ హబ్ గా చేస్తామని హార్టికల్చర్ రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ అందిస్తోందన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందిందని శశి భూషణ్ రెడ్డి తెలిపారు. రాబోవు కాలంలో రాష్ట్రంలో కూడా బిజెపిని పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు ఆరవేటి హరికృష్ణ, బిజెపి జిల్లా ధార్మిక సేల్ కన్వీనర్ భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ దువ్వూరు మండల మాజీ అధ్యక్షులు అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మండల బిజెపి నాయకులు భూమిరెడ్డి ప్రతాప్, బాలనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాత కడప దళితులను ఆదుకోండి

### 28 నుండి రిలే నిరాహార దీక్షలు - డీజిహెచ్‌పిఎస్ - మడగలం ప్రసాద్, వెంకటేష్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నిరుపేదలైన పాత కడప దళితులను ఏడు మందిని గుర్తించి ప్రభుత్వం వారికి ఎకరం 55 సెంట్లు భూమిని వాటర్ గండి ప్రాంతంలోని సర్వేనెంబర్, 919/ 1 సబ్ డివిజన్ 1145, 1146 లో 2005 లో మంజూరు చేసిందని, 20 ఏళ్ల తర్వాత ఆ భూమిపై అగ్ర కులాల వారు అప్పుడు పత్రాలతో దళితుల భూమిని స్వాధీనపరుచుకున్నారని, మా భూమి మాకు తిరిగి ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మడగలం ప్రసాద్, వెంకటేష్ కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని జెసి ని, తాసిల్దార్ ను పాత కడప దళితులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రభుత్వం పేదల్కు వ్యవసాయ భూములను ఇస్తే అవి పెద్దలు లాగేసుకుంటున్నారని, ప్రభుత్వ ఇచ్చిన భూములకే రక్షణ లేకుండా పోతుందని, ప్రభుత్వం ఇచ్చిన పేదల భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



దళితుల భూములు దళితులకే చెందాలని అందుకోసం 28వ తేదీ నుండి కలె క్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నామని, భూమి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని వారు తెలిపారు.

## లగోరిలో జిల్లా స్థాయికి గుడిపాడు విద్యార్థుల ఎంపిక

### శ్రీ శంకరాచార్య హై స్కూల్ కరస్పాండెంట్ రామ మోహన్ రెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం గుడిపాడు లోని శ్రీ శంకరాచార్య హైస్కూల్ కు చెందిన విద్యార్థులు గ్రూపు 14, గ్రూప్ 15 లలో జిల్లా స్థాయికి ఎన్నికైనట్లు లగోరి జిల్లా సెక్రెటరీ ఈర్ల సంజీవరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మైదుకూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో గుడిపాడు గ్రామంలోని శంకరాచార్య హైస్కూల్ నుండిజిల్లా స్థాయికి ఎంపిక అయిన వారిని కరెస్పాండెంట్ .మూలే.రామ్మోహన్ రెడ్డి ప్రిన్సిపల్ విజయలక్ష్మి, పాఠశాల సిబ్బంది అభినందించారు

## సేంద్రీయ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** కడప వ్యవసాయ డివిజన్ పరిధిలోని వ్యవసాయ సిబ్బందికి ఏర్పాటు చేసిన సేంద్రీయ వ్యవసాయం శిక్షణా కార్యక్రమం లో భాగంగా 2 వ రోజు శుక్రవారం నాడు పెండ్లిమర్రి మండలం చెన్నంరాజుపల్లి గ్రామంలోని కషాయాల గంగిరెడ్డి పొలంలో సేంద్రీయ వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఇందులో భాగంగా ద్రవ జీవామృతం,ఘన జీవామృతం ,వేప కషాయం వంటి కషాయాల తయారు చేయు విధానం మరియు వాటి వాడకం ద్వారా కలిగే ప్రయోజనాలు గురించి కషాయాల గంగిరెడ్డి మరియు మిగతా సేంద్రీయ వ్యవసాయ రైతులు వివరించారు. ఏటీఎం మోడల్ పంటల సాగు మరియు నవ ధాన్యాలు పంటల సాగు చేసిన పొలా లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎ డి ఎ సురేష్ రెడ్డి గారు మాట్లాడుతూ,, అందరూ సిబ్బంది ఈ సేంద్రియ వ్యవసాయ పద్ధతు లను నేర్చుకుని మిగతా రైతులకు కూడా సేంద్రియ వ్యవసాయం చేసే విధంగా మార్చాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో కడప వ్యవసాయ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు సుమంత్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,శ్రీదేవి, నాగార్జున ,వ్యవసాయ విస్తరణ అధికారి గంగాధర్ రెడ్డి,వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు చెన్నమరాజుపల్లి సేంద్రియ వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ పొలాలు క్షేత్రస్థాయిలో సందర్శన

### సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలో శుక్రవారం ఆక్కుల గారి పల్లి ఉత్తమ ప్రకృతి వ్యవసాయ యువ రైతు నరాల. ఉదయ్ కృష్ణా రెడ్డి యొక్క ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో,పులివెందుల డివిజనల్ వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. అలాగే ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతులల్లోకి ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి వ్యవసాయ శాఖ సిబ్బంది అయిన రైతు సేవా కేంద్రం సిబ్బందికి (ఏ ఈ ఓ,వి ఏ ఏ, వి హెచ్ ఏ,ఎంపీఓ) ప్రామానికంగా శిక్షణలు ఇచ్చారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి ఎస్. వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రసాయన ప్రకృతి వ్యవసాయాన్ని విడివిడిగా చూడకూడదని ప్రకృతి వ్యవసాయం మనం చేస్తూ ప్రతి రైతుతో చేయించాల్సిన ప్రధాన బాధ్యత మనకే ఉందని, దీనివలన మన ఆరోగ్యం, మరియు మన భూమి ఆరోగ్యం, మనము పండించిన ఉత్పత్తి తిన్నవారి ఆరోగ్యం కూడా ఒకేసారి కాపాడవచ్చు అని సదరు ఆర్ ఎస్ కె సిబ్బందిని ఉద్దేశించి హితవు పలికారు. అదే గ్రామంలో మహిళా సంఘాలను ఉద్దేశించి సంఘ సభ్యురాల సమక్షంలో అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ వసంత కుమారి, ప్రతి ఒక్క కార్యక్రమము మహిళా సంఘం ద్వారా మరియు ప్రతి ఒక్క కార్యక్రమానికి మన మహిళా సంఘ సభ్యులు సంఘాలు సహాయ సహకారాలు అందించాలని ముఖ్యంగా ప్రతి మహిళా సంఘ సమావేశంలో ప్రకృతి



వ్యవసాయ అజెండాను సభ్యులను ఉద్దేశించి ప్రకృతి వ్యవసాయ విధి విధానాలను తెలియపరచాలని ఆర్ఎస్కే సిబ్బందికి ఎస్ఎస్జీల యొక్క ప్రత్యేకతను వారి యొక్క ప్రధాన పాత్రను కూడా వివరించారు. క్షేత్ర స్థాయిలో, పులివెందుల మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి, వేముల మండల వ్యవసాయ అధికారి ఓబులేసు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది న్ ఫ్ ఏ, శ్రీనాథ్, భాస్కర్ రెడ్డి,ప్రతాప్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆదర్శ,రైతులు మహిళ సంఘం సభ్యులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం

### సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అచ్చివెల్లి లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా “ఫ్రైడే-డ్రైడే” కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, బోదకాలు వంటి వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు, “ప్రతి శుక్రవారం %-% డ్రైడే” పాటించాలని ప్రజలకు అవగాహనా కల్పించి. ఇంటింటా వెళ్లి ఫీవర్ సర్వే మరియు లార్వా సర్వేలు నిర్వహించి,ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని దోమ కాటుకు గురి కాకుండా దోమతెరాలు వాడాలి అని,దోమల పెరుగుదలకు అవకాశం ఉన్న నీటి నిల్వలు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు మాధవి దేవి, సరస్వతీ, గోపాల్ నాయక్, యం.ఎల్.హెచ్.పి/సి.హెచ్.ఓ. శివ సౌజన్య, ఆశా కార్యకర్తలు భారతి,భాగ్యలక్ష్మి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా మలేరియా అధికారి మనోరమ కీటక జనిత వ్యాధులపై అవగాహన




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** వర్షాకాలంలో మలేరియా,డెంగ్యూ మొదలగు జ్వరాలు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి పి.మనోరమ అన్నారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవాలు,ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మండలంలోని శివాలపల్లి సచివాలయ పరిధిలోని కొక్కరాయపల్లిలో నిర్వహించిన కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు కీటక జనిత వ్యాధుల ద్వారా వ్యాపించు మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా, బోధకాలు, మెదడువాపు వంటి వ్యాధుల పై అవగాహన కలిగించారు. అలాగే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,దోమల నియంత్రణ, మలేరియా ,డెంగ్యూ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ల్యాబ్ ను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ కు పలు సూచనలు చేశారు. అలాగే ఏఎన్ఎంలకు సమావేశం నిర్వహించి వెక్టార్ కంట్రోల్ యాప్ గురించి అవగాహనా కల్పించి ఏఎన్ఎంల బాధ్యతలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమాలలో పిహెచ్సి వైద్యాధికారి వినయ్ కుమార్ రెడ్డి,డిఎంఓ కార్యాలయం సిబ్బంది శంకర్ రెడ్డి,సబ్ యూనిట్ ఆఫీసర్ మురళీధర్, సూపర్వైజర్ సుబ్బారామయ్య, ఎంపిహెచ్ఏ చెన్నయ్య,సిహెచ్ఓ బాబులమ్మ, ఏఎన్ఎం వెంకటసుధ,ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి,రామాంజనమ్మ, పీహెచ్సీ సిబ్బంది ఎంపిహెచ్ఎస్ రేబాక,పి.లక్ష్మీదేవి,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీ కళ పాల్గొన్నారు.

## చాముండేశ్వరి అమ్మవారికి శ్రావణ శుక్రవార పూజలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవస్థానం సముదాయంలోని చాముండేశ్వరి అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారికి గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, పూజలు నిర్వహి ంచారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఎండిఆర్‌టి ఏజెంట్‌గా గంధము భాస్కర్

### అభినందించిన ఎల్ఐసి సంస్థ మేనేజర్లు.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం మార్కాపురం గ్రామానికి చెందిన గంధం భాస్కర్ ఇన్సూరెన్స్ రంగంలో ప్రతిష్టాత్మక మైన ఎండి ఆర్ టి (మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్) ఏజెంట్ గా మొదటి సారి అర్హత సాధించారు. తిరుపతిలోని వైస్రాయ్ హోటల్ లో జరిగిన సమావేశంలో గంధము భాస్కర్ ను ఎల్ఐసి సంస్థ కడప డివిజన్ సీనియర్ మేనేజర్ రవి కుమార్ , మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావులు ఘనంగా సన్మానించి అభినందించారు.ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఇన్సూ రెన్స్ కంపెనీల ఏజెంట్లతో జరిగే ఎండి ఆర్ టి సమావేశానికి అర్హత సాధి ంచిన సం దర్భంగా భాస్కర్ ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భ ంగా పాలసీ దారులకు,ఎల్ఐసి అధికారులకు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

# లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

### లింగాల డాక్టర్ డి. ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల మీటింగ్ నిర్వహించడం సాధారణం ఈ సమావేశంలో డాక్టర్, డి.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ లింగాల మండలంలో ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అలాగే ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన మరియు ఆయుష్మాన్ భారత్ వందన యువజన పథకం అనగా 60 సంవత్సరములు పైబడిన వారికి కార్డ్స్ జనరేషన్ చేయాలని వారికి వివరించారు. అలాగే మన లింగాల మండల వ్యాప్తంగా ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన మరియు ఆయుష్మాన్ భారత్ వందన యువజన పథకం అర్హులు 1948,కార్డ్స్ వచ్చినాయని ఈ కార్డ్స్ వచ్చినవారికి వీటిపై అవగాహన కల్పించి 100% పూర్తి చేయాలని వివరించారు.కార్డ్ జనరేషన్ చేయాలని వారికి వివరించారు. అలాగే 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఈకేవైసీ తప్పనిసరి చేయించాలని అన్నారు. ఈ కార్డ్స్ జనరేషన్ చేయడం వల్ల ఇండియాలో ఎక్కడైనా ఏ హాస్పిటలకు పోయిన వారి కుటుంబానికి 5 లక్షల మేర వైద్య సౌకర్యములు ఉంటాయని డాక్టర్,ప్రసన్నకుమార్ వారికి తెలియజేశారు. అలాగే గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారం తీసుకోవాలని మీరు తీసుకుంటేనే పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని సిబ్బందిని వారికి అవగాహన కల్పించాలని అలాగే ప్రతినెల వైద్య పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలని అలాగే ప్రభుత్వ హాస్పిటల్లో కాన్పులు అయ్యేలా వారికి అవగాహన మీరు కల్పించాలని సిబ్బందికి డాక్టర్ ప్రసన్న కుమార్ వివరించారు. అలాగే ప్రతి గ్రామంలో బీపీ షుగర్ ఉన్న వారిని పరీక్షించి ప్రతి నెల 104 వాహనం వచ్చిన ప్రతి నెల వారికి మెడిసిన్ అందేలా చూడాలని వారికి వివరించారు. అలాగే ఆగస్టు నుండి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు హైట్ వెయిట్ చూసేందుకు అన్ని విధాల మీరు సహకరించాలని సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, కుసుమ కుమారి, సూపర్వైజర్ ఆసియా బేగం, ఎం ల్ హెచ్ పి, లు, ఏఎన్ఎంలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిడుగు పల్లె సచివాలయ సిబ్బందికి మాజీ సీఎం జగన్‌పై మమకారం తగ్గలేదా?




**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం పిడుగుపల్లె సచివాలయ సిబ్బంది రూటే సపరేటు.. వారు విధులకు హాజరు కావాలంటే వారికి నచ్చినప్పుడు మాత్రమే వస్తారు దానికి సమయపాలన ఉండదు.. ఎందుకంటే వారిని పట్టించుకునే వారు లేరు కాబట్టి.. ప్రజలు వారికోసం వేచి చూసి వెళ్లాల్సిందే తప్ప సమస్యలు అయితే పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సచివాలయాల్లో మాజీ సీఎం జగన్ చిత్రపటాన్ని తొలగిస్తే పిడుగుపల్లె సచివాలయంలో మాత్రం జగన్మోహన్ రెడ్డి ఫోటో తొలగించకపోవడంపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.. దీన్ని బట్టి చూస్తే సచివాలయ సిబ్బందికి మాజీ సీఎం జగన్ పై ప్రేమ అభిమానం తగ్గలేదేమో అనే విమర్శలు బహిరంగంగా వినపడుతున్నాయి.. ప్రతి సచివాలయంలో సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాలు ఉన్నప్పటికీ ఈ సచివాలయంలో మాత్రం జగన్మోహన్ రెడ్డి ఫోటో దర్శనమిస్తుంది. ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై ఆంతర్యమేంటో తెలియాల్సి ఉంది.. అయితే శుక్రవారం సమయం 11 అవుతున్న సచివాలయానికి కేవలం ఒక వెల్ఫేర్ అసిస్టెంట్ తప్ప మిగతా కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమి స్తున్నాయి.. ఈ విధంగా ప్రతిరోజు జరుగు తుందని ప్రజలు ఆరోపి స్తు న్నారు.. పేద బడుగు బలహీన వర్గాల కోసం రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామం లో సచివా లయ వ్యవస్థను ఏర్పాటు చేస్తే సచి వాలయ సిబ్బంది మాత్రం విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ సచివాలయ వ్యవస్థను నిర్వీ ర్యం చేస్తు న్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు..ప్రజలు ఏదైనా సమస్య ఉండి సచివాలయా నికి వెళ్తే పడి కాపులు కాయా ల్సిందే తప్ప సచివా లయ సిబ్బంది మాత్రం విధుల కు రారనే ఆరోపణలు బహిరం గంగా వినపడు తున్నాయి.. అయితే ఈ విషయంపై జిల్లా ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేసి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సచివాలయ సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.. ఈ విషయంపై సంబంధిత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..

# విద్యార్థులు మంచి జీవితాన్ని ఎంచుకోవాలి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** విద్యార్థులు జీవితంలో మంచి నడవడికతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పోలీస్ అధికారులు సూచించారు, శుక్రవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పలు పాఠశాలల, కళాశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డయల్ 112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలపై, చట్టాలపై, అవగాహన కల్పించారు,, బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి తెలిపారు,. సైబర్ నేరాల విషయంలో, ఫేక్ ఎస్ ఎం ఎస్\టి,ఓ టి పి మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్ యాప్స్, కె వై సి మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు వంటి వాటి గురించి వివరించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయాలన్నారు, రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి ఎలాంటి ప్రాణం నష్టం లేకుండా చూసుకోవాలని అన్నారు , మైనర్లు వాహనాలు నడపకూడదని, వారికి అవగాహన కల్పించారు, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు.

# పద్మశాలీయ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో శుక్రవారం పద్మశాలీయ అభ్యుదయం సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ చింతా రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ కీలకమైనదని, విద్య ద్వారానే ఏదైనా సాధించగలమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో 13 ఏళ్లుగా నియోజక వర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లో చదివే 10వ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని 30 మున్సిపల్, ప్రభుత్వ, జిల్లాపరిషత్, ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన 1760 మంది 10వ తరగతి విద్యార్థులకు రూ.5.25 లక్షల విలువ చేసే మ్యాథ్స్, సోషియల్, పిజిక్స్, బయాలజి మెటీరియలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఎంఈఓలు సావిత్రమ్మ, శోభారాణి, అభ్యుదయ సంఘం అధ్యక్షులు వద్ది నరసింహులు, సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు సాధు అశోక్, చెన్నా వెంకట చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి వద్ద నాగరాజు, కోశాధికారి అవ్వారు శ్రీనివాసులు, సంఘం ప్రతినిధులు సందం కుమార్, జింకా సుబ్రహ్మణ్యం, కోటా సంజీవకుమార్, జింకా శ్రీనివాసులు, బోగా ఆనంద్, వెంకట రమణ, మునిస్వామి, శింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో టెండర్ వేసిన వారికే గదులు కేటాయించాలి

### కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసిన దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు



**కడప సిటీ మేజర్‌న్యూస్:** కడప ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో టెండర్లు వేసి ఆరు నెలలు అవుతున్న దళిత మహిళ స్రవంతికి గదులు చూపెట్టకుండ ఆర్టీసీ ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీని నిరసిస్తూ శుక్రవారం కడప కలెక్టరేట్ కార్యాలయం ఏదుట దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు మాతంగి సుబ్బరాయుడు సగిలి గుర్రప్ప ఆంజనేయులు తదితరులు మాట్లాడుతూ కడప ఆర్టీసీ బస్టాండులో గత ఆరు నెలల కిందట టెండర్లు వేసిన వారికి ఇంతవరకు గదులు చూపెట్టలేదని ఆర్టీసీ ఆర్ఎం, ఈడి , నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. గదుల విషయంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు పేద బడుగు బలహీన వర్గాలకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నామని ఆయన తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఆర్టీసీ టెండర్లలో స్రవంతి అనే దళిత మహిళ పాల్గొని పి.17ఏ,పి17సి రూములను టెండర్లలో దక్కించుకున్నారని టెండర్ అలాట్మెంట్ ఆర్డర్ కూడా ఆర్టీసీ యాజమాన్యం జారీ చేశారని వారికి ఇప్పటివరకు కొలతలు వేసి రూములు చూపెట్టకుండా ఆర్టీసీ ఆర్ఎం, ఈడి, సివిల్ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్నారని ఆయన తెలిపారు. అలాగే జిల్లాలోని మరికొన్ని ప్రాంతాల్లో సైతం ఇలాంటి వ్యవహారాలు కొనసాగుతున్నాయన్నారు. చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న వారి పట్ల రీజినల్‌మేనేజర్ ఇలా వ్యవహారించడం ఏమాత్రం సరికాదన్నారు. అలాగే లక్షలాది రూపాయల ఆదాయం వస్తున్న షాపుల నిర్వాహకులకు సరైన సదుపాయాలు కల్పించక పోవడం మరింత దారుణమన్నారు. ఇప్పటికైనా కిందిస్థాయిలో కల్పించుకుని న్యాయ పరంగా దక్కాల్సిన రూములను ఆయా టెండరు దారులకు దక్కేలా ఆర్టీసీ ఉన్నతాధికారులు చర్యలుచేపట్టాలని లేనిపక్షంలో బాధితులను కలుపుకొని ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు అనంతరం జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్ర మంలో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు మునయ్య ఓబులేసు ప్రసాదు బీసీ గంగులు తోపాటు బాధితురాలు స్రవంతి తదితరులు పాల్గొన్నారు

# పీ4 అమలు పక్కాగా చేయాలి

## ఆగస్టు 15 నాటికి బంగారు కుటుంబాల దత్తత పూర్తి చేయాలి - జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : జిల్లాలో పీ4 అమలు పక్కాగా జరగాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు ఆగస్టు 15 నాటికి బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి పి 4 ఐ యాం మార్గదర్శి,బంగారు కుటుంబాలు దత్తత వంటి అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఈ సమీక్షలో మంత్రులు ఎమ్మెల్యేలు, అన్ని జిల్లాల కలెక్టర్లు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జేసి అదితి సింగ్ తో పాటు వివిధ జిల్లా అధికారులు హాజరయ్యారు. వీసీ ద్వారా.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.... రాష్ట్రంలోని పేదరికాన్ని (జీరో పావర్టీ) సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజలు కలిసి భాగస్వామ్యం(పి4)తో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ 4 ఐ యాం మార్గదర్శి కార్యక్రమం పేజ్ 1 త్వరలో ప్రారంభం కానుందని అందుకు సంబంధించిన విజన్ యాక్షన్ ప్లాన్, ఎస్ ఓ పి తయారు చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. గతంలో ఆర్థిక సంస్కరణల్లో భాగంగా 'పి3' పబ్లిక్, ప్రైవేటు, పార్టనర్షిప్ విధానాన్ని అమలు చేసి సంపద సృష్టించామని ఇప్పుడు అదే స్ఫూర్తితో సామాజిక అవసరాలను తీర్చే విధంగా మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారినీ పేదరికం ఆర్థిక అసమానతలు నుండి బయటికి తీసుకురావడానికి పి 4 అనే వినూత్నమైన కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ దాదాపుగా 5.74 లక్షల బంగారు కుటుంబాలను, దాదాపుగా 55 వేల మంది మార్గదర్శులను గుర్తించి 40 శాతం పూర్తి చేశామన్నారు. ఆగస్టు 15 నాటికల్లా అన్ని జిల్లాలలో దాదాపుగా 15 లక్షల బంగారు కుటుంబాలను 1.5 నుంచి రెండు లక్షల మార్గదర్శులను గుర్తించి మిగిలిన 60 శాతం పూర్తి చేయాలన్నారు.స్వర్ణాంధ్ర విజన్లో భాగంగా 2029 నాటికి జీరో పావర్టీ సాధించాలన్నారు. నేడు మారుతున్న కాలంలో సమాజమే ఒక ఆస్తిగా భావించి అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమన్నారు. ప్రతి గ్రామంలో పి 4 అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి ఆ గ్రామంలోని విజయవంతమైన వ్యక్తులు,పారిశ్రామికవేత్తలు, నాలెడ్జ్ రిసోర్సెస్ పర్సన్ అందరినీ గుర్తించి వారిని మార్గదర్శుల్లో భాగస్వామ్యం చేసి ఆ గ్రామ అభివృద్ధికి చేయూతనిచ్చేలాగా హ్యాండ్ హోల్డింగ్ ఇవ్వాలన్నారు. మనమందరం కూడా సమాజం ద్వారా అభివృద్ధి చెందామని ఆ సమాజానికి తిరిగి మనం మేలు చేసే కార్యక్రమాలు చేయాలన్నారు. కుటుం బానికి ఏ విధమైన అవసరాలు ఉన్నాయో గుర్తించి వాటిని క్రోడీకరించి అందుకు అనుగుణంగా వారి అవసరాలు తీర్చే విధంగా యాక్షన్ విజన్ ప్లాన్ తయారుచేసి మార్గదర్శులకు ఇవ్వడం జరుగుతుం దన్నారు. కుటుంబానికి సరైన సమయంలో హ్యాండ్ హోల్డింగ్ ఇచ్చి ప్రోత్సహిస్తే వారే రేపటి మార్గదర్శకులుగా తయారవుతారన్నారు. పి 4 కార్యక్ర మం ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. విసి అనం తరం జాయింట్ కలెక్టర్ అదిది సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో బంగారు కుటుంబాల దత్తత మార్గదర్శుల ఎంపిక ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ హజ్రతయ డ్వామా పిడి ఆదిశేషారెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సూచించారు. శుక్రవారం కొర్రపాడు రోడ్డులోని టిఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన బాబు ష్యూరిటి మోసం గ్యారెంటీ మండల స్థాయి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 13 నెలల నుండి చంద్ర బాబు సూపర్ సిక్స్ అమలులో విఫలమయ్యారన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఆడ బిడ్డలకు నెలకు 1500, గత ప్రభుత్వంలో ఇచ్చిన పెన్షన్లనే కొనసాగిస్తున్నారే కానీ 13 నెలల్లో కొత్త పెన్షన్లను మంజూరు చేయలేదని, 50 ఏండ్లు నిండిన వారికి పింఛన్లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం జిల్లా పరిధి వరకు పరిమితం చేశారన్నారు. అరకొర పథకాలే తప్ప ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోగా ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెడతారా అన్నారు. ప్రజల సమస్యలపై శాంతియుత పోరాటం చేస్తామన్నారు. వచ్చే మండల గ్రామపంచాయతి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణిలు పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ పై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. తన పై తప్పుడు కేసులు పెట్టాలని యోచిస్తున్నారని, అలా జరిగితే తాను మరింత పోరాట పటిమతో తమ అధినేత మన్నన, నాయకులు, కార్యకర్తలు, ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల ఆదరాభి మానాలు చూరగొంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు నాగేంద్ర రెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఎమ్మెల్యే మాధవి రెడ్డి



ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యమని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పేర్కొన్నారు. నగరంలో రెండవ డివిజన్ శుక్రవారం ఉక్కాయి పల్లిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు, కొత్తగా బోరు బావి నుండి నీటి సరఫరాకు ప్రారంభోత్సవం చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మీ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు కార్పొరేటర్ సుబ్బారెడ్డి ద్వారా తెలుసుకొని వీలైనంతవరకు వాటిని పరిష్కరించేందుకు మా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం, సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తైన సందర్భంగా, ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ధి లక్ష్యాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను నేరుగా విని పరిష్కారానికి కృషి చేస్తూనే, ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్న అవగాహన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు కల్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుబ్బారెడ్డి, మాజీ కార్పొరేటర్ రాజగోపాల్ రెడ్డి, బోధి ఇంచార్జిలు కృష్ణయ్య, సిసింద్రీ శ్రీధర్, నానాపల్లి నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, ఉక్కాయిపల్లి రాజు, శ్రీనివాస్ యాదవ్, మురళి, చంటయ్య, మదన్, రమేష్ బాబు, నాగరాజు, సూరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో ని విద్యార్థులకు పలకలు పెన్సిల్ పంపిణీ..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండల పరిధిలోని చెన్నంపల్లి ఎంపీపీ మోడల్ స్కూల్ పాఠశాల నందు చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ వస్త్ర వ్యాపారి ముచ్చర్ల సుధాకర్ మనవడు పట్నం తత్విక్ పుట్టినరోజు సందర్భముగా శుక్రవారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పలకలు పెన్సిళ్లు బలపాలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు షామీర్ భాష మాట్లాడు తూపట్నం తత్విక్ జన్మదిన వేడుకలు మా పాఠశాల విద్యార్థుల మధ్య చేసుకోవడం మాకు ఎంతో ఆనంద ంగా ఉందని ప్రభుత్వ పాఠశాలలంటే ప్రస్తుతం చిన్నచూపు చూస్తున్నారని ప్రముఖ వస్త్ర వ్యాపారి ముచ్చర్ల సుధాకర్ తన మనవడి పుట్టినరోజు వేడుకలను ప్రభుత్వ పాఠశాలలో చేసుకోవడం అభినంద నీయమని ఇది పది మందికి స్ఫూర్తిదాయకంగా నిలబడుతుం దన్నారు. చిన్నతనము నుంచే పాఠశాలలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాకుండా వారికి తోటి విద్యార్థు లతో కలిసి మెలిసి ఉండి ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవడం పట్ల విద్యార్థులలో ఐక్యత భావం పెరుగుతుందన్నారు. అనంతరం ప్రధానోపా ధ్యాయుడు ఉపాధ్యాయులు వారిని శాలువాతో పట్నం చంద్ర మౌళి లక్ష్మీదేవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ పార్వతి శారద వల్లంకొండు లక్ష్మీనారాయణ ముచ్చర్ల సుధాకర్ . సుజాత పట్నం సత్యాన్వేష్ పట్నం ప్రదీప్తి పట్నం హితైషి ముచ్చర్ల ప్రవీణ్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూలపల్లి పాఠశాలలో విద్యార్థులకు అతిథి భోజనం



**బద్వేల్ ( కాశి నాయన ) మేజర్‌న్యూస్:** కాశినాయన మండలం మూలపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు 30 మంది విద్యార్థిని, విద్యార్థులకు బ్రహ్మంగారి మఠం సోమిరెడ్డి పల్లె గ్రామ వాస్తవ్యులు జి .సుజాత గారు అతిథి భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. తల్లి జి .సుజాత మాట్లాడుతూ తమ కుమారుడు జి.రామ సాయి గణేష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇటీవల బ్రహ్మంగారిమఠంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం (బాలురు) ప్రవేశ పరీక్ష నందు మహా గురుకులంలో ఆరవ తరగతి కి సీటు సాధించినందుకు మూలపల్లె పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అతిథి భోజనంలో భాగంగా పలావు రైస్, చికెన్ ఫ్రై , స్వీట్స్, బిస్కెట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మంచి కార్యక్రమాలకు ముందుకొచ్చి విద్యార్థులతో సంతోషంగా పాలుపంచుకోవడం ఆనందదాయకమైన విషయం. అతిథి భోజనాన్ని ఏర్పాటు చేసిన జి. సుజాత వారి కుమారుడు జి. రామసాయి గణేష్ కు పాఠశాల ఉపాధ్యాయులతరఫున, విద్యార్థినీ విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకోవడం జరిగింది.

# కలసపాడు ప్రధాన రహదారి గుంతలమయం

**పట్టించుకోని ఆర్ అండ్ & బీ అధికారులు.**

**కలసపాడు మేజర్‌న్యూస్:** కడప ప్రకాశం జిల్లా లోని సరిహద్దులలో మండల కేంద్ర మైన కలసపాడు లోని పోరుమామిళ్ల, వైపు వెళ్ళు రోడ్డులో ప్రతి నిత్యం ప్రయాణికులు కలసపాడు మీదుగా తిరుపతి కడప అనంతపురం చిత్తూరు నెల్లూరు,,చెన్నై, బెంగుళూరు లాంటి సుదూర ప్రాం తాలకు ప్రతి నిత్యం అనేక పనుల నిమిత్తం ప్రయాణించే వారు ప్రయాణికులు,యాత్రికులు, కలసపాడులో రోడ్డు గుంతల మయమై ఉండ టంతో ప్రయాణికులు ఎంతో అవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహన దారులు పాదచారులు ప్రయాణికులు ఎంతో యిబ్బంది పడుతున్నమ్మని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే కలసపాడు లోని పోరుమామిళ్ల రోడ్డు నందు తారు రోడ్డు గుంతలమయమై ప్రయాణికుల భద్రత కు భంగం కలగకుండా వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకొని వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు ప్రజలకు సహాయపడాలని పలువురు ప్రయాణికులు కలసపాడు మండల ప్రజలు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.



## వై.ఎస్ అవినాష్ రెడ్డిని సన్మానించిన రెడ్యం సోదరులు.

వై.ఎస్. జగన్ ముఖ్యమంత్రి అయ్యేందుకు నా శాయశక్తులా కృషి చేస్తా:రెడ్యం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రెడ్యం వెంకటసుబ్బారెడ్డి వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి పదవికి ఎంపికలో తన సంపూర్ణ మద్దతు తెలిపి సహకరించిన కడప పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్ అవినాష్ రెడ్డిని పులివెందులలోని వారి స్వగృహంలో శుక్రవారం వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, తన సోదరుడు వైయస్సార్ సిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సిపీ అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్. అవినాష్ రెడ్డి తనను తన కుటుంబ సభ్యునిగా భావించి, గౌరవిస్తున్నారని రెడ్యం ఈ సందర్భంగా పేర్కొన్నారు. తనను పదవిలో నియమించిన వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ ముఖ్యమంత్రి అయ్యేందుకు నా శక్తికి మించి కష్టపడతానని, ఇలాంటి గొప్ప నేత ముఖ్యమంత్రి కావాల్సి ఆవశ్య కథ ఎంతో ఉందని రెడ్యం కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్ రెడ్డి, పులివెందల ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ నంద్యాల హేమాద్రి రెడ్డి, దువ్వూరు మండల వైయస్సార్ సిపీ అధ్యక్షుడు ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, వైయస్సార్ సిపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైయస్సార్ సిపీ నేతలు బిదనంచర్ల బ్రహ్మానంద రెడ్డి, తుపాకుల గంగిరెడ్డి, ఇండ్ల వెంకటరెడ్డి, గుజ్జల రామాంజనేయులు రెడ్డి, తుపాకుల గంగాధర్ రెడ్డి, తుపాకుల నాగేశ్వర్ రెడ్డి పెద్ద ఎత్తున వైయస్సార్ సిపీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రావణ శుక్రవారం శ్రీ చక్ర అమ్మవారికి ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు అలంకారాలు ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం శ్రావణ మాస మొదటి రోజు పురస్కరిం చుకొని తెల్లవారు జామున నుండి అమ్మ వారికి పంచా మృతా భిషేకం, సహస్రనామార్చన, లలిత సహస్రనామం, గాయత్రి మంత్రోచ్ఛరణం తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తూగుట్ల మధు మాట్లాడుతూ ఎంతో మహిమగల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ప్రతి శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ఈ శ్రావణ మాసంలో రానున్న వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాలను ప్రతి సంవత్సరం లాగా యధావిధిగా అమ్మవారి అనుగ్రహ ఆశీస్సులతో అత్యంత శోభాయమానంగా నిర్వహించడం జరుగుతుందని, అదే రోజు అన్నదాన కార్యక్రమాలు పెద్ద సంఖ్యలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ శ్రావణ మాసంలో ప్రతిరోజు శుక్రవారలు అమ్మవారికి ప్రత్యేక పూజ నైవేద్యాలు నిర్వహించడం జరుగు తోందన్నారు. వరలక్ష్మి వ్రతం రోజు నిర్వహించబోవు వ్రత పూజ కార్య క్రమాలకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలను సస్పెండ్ చేయాలి




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల నిర్లక్ష్యంలో వహిస్తున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు తొత్తులుగా మారిన కడప ప్రొద్దుటూరు ఎంఈఓలు పిడియస్ యు ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట ఆందోళన కడప ప్రొద్దుటూరు ఎంఈఓలైన గంగిరెడ్డి,సావిత్రిలు అత్యంత అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ వారికే వత్తాసు పలుకుతున్నారని,ఆర్జెడి వైఖరిని నిరసిస్తూ ఎంఈఓలను సస్పెండ్ చేయాలని కోరుతూ పిడిఎస్ యు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కడప నగరంలోని పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ లేకుండా కార్పొరేట్,ప్రైవేట్ ప్లే స్కూల్స్ అనధికారికంగా అనుమతులు లేకపోయినప్పటికీ అనుమతులు ఇచ్చారని ఇందుకోసం ప్రతి నెల కడప, ప్రొద్దుటూరు ఎంఈఓలు గంగిరెడ్డి,సావిత్రిలు కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల దగ్గర నుండి మామూలు తీసుకుంటు న్నారన్నారుని ఆరోపించారు. కొత్త పాఠశాలల అనుమతుల విషయంలో లక్షలాది రూపాయలు తీసుకొని కనీస వసతులు లేకుండా అనుమతులు ఇచ్చారని ఇందులో స్వయానా పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ కూడా బాగముం దన్నారు. కడప ప్రొద్దుటూరు ఎంఈఓల వ్యవహారం పైన గత నెలలో ఉపాధ్యాయుల బదిలీలల్లో లక్షలాది రూపాయలు డబ్బులు తీసుకు న్నారని స్వయాన కడప జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ ఆరోపణలతో నోటీసులు ఇచ్చినప్పటికీ జవాబు ఇవ్వకుండా ఉండడంతో ఆర్టికల్ ఆఫ్ చార్జీస్ ను జారీ చేశారని, ఇంతవరకు పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ స్పందించడం వేనక ఆంతర్యం ఏమిటిని ప్రశ్నించారు. అందుకే కడప ప్రొద్దుటూరు ఎంఈఓల అవినీతి అక్రమాల ప్రతి ఒక్క విషయంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ కూడా భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లను సస్పెండ్ చేయాలని వారికి మద్దతు పలుకుతున్న పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శ్యామల్ ను క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎస్ ఎఫ్ ఐ నూతన కమిటీ ఎన్నిక

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు.




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన 6400 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 ను రద్దు చేసి ప్రైవేట్ ఏయిడెడ్ విద్యాసంస్థల పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ కల్పించే విధంగా జీవోను రద్దు చేయాలి విద్యార్థులకు ఉన్నత విద్యను అవకాశాలు పెంచాలని. అదేవిధంగా డిగ్రీ హానర్స్ విధానాన్ని రద్దు చేయాలి విద్యార్థులకు కోర్స్ ఎంపిక చేసే హక్కులను కాలరాస్తుందని పరీక్షా విధానం అంతా గందరగోళం ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న సంక్షేమ హాస్టళ్లు రోజురోజుకు దిగజారుతుంది. సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చదువు పేరుతో ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్డగోళంగా వేల,లక్షల రూపాయలు దోచుకుంటున్నాయని వారన్నారు. తల్లికి వందనం ఎలాంటి షరతులు లేకుండా అందరికీ అమలు చేయాలని వారు అన్నారు. అలాగే కొన్ని సంక్షేమ వసతి గృహాలు సొంత భవనాలు ఉన్న కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. చాలావరకు అద్దె భవనాల్లో హాస్టల్లో ఉంటున్నారని వారికి ఎలాంటి ప్రభుత్వం మోసం చేస్తుందని వారన్నారు. ఈ విధంగా ఉంటే విద్యార్థులు విద్యకు దూరమవుతారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి వారు అన్నారు. అనంతరం కడప నగర నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా సుమంత్, మోహన్ ని, నగర ఉపాధ్యక్షులుగా అఖిలేష్, శ్రీను, రోహిత్ ఆదిత్య కార్యదర్శులుగా నవీన్, అద్భుత్, కార్తిక్, నరసింహ నగర కమిటీ సభ్యులుగా మనోహర్, శివ, సాయి, సాగర్, మొత్తం 14 మంది సభ్యులతో నూతన నగర కమిటీ ఎన్నుకోవడం జరిగిందని. వారన్నారు

# రక్తదానం ప్రాణదానం, సామాజిక సేవా కార్యక్రమం - డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రక్తదానం ప్రాణదానం, సామాజిక సేవా కార్యక్రమం అని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు తెలిపారు. ప్రొద్దుటూరు స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్త వారోత్సవాలు 2025, రెండవ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని స్థానిక నందిని క్లాత్ మార్కెట్ నందు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ సమాజ బాధ్యతగా యువకులు రక్తదానాన్ని తీసుకోవడం మంచి పరిణామమని అన్నారు. రక్తదానం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరినో కాపాడవచ్చని, దీనివల్ల ప్రతి ఒక్కరికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. డిప్యూటీ ఎమ్మార్వో అజయ్ బాబు, ఎన్టీఆర్ యూనివర్సిటీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని రక్తాన్ని రక్తదానం వల్ల మాత్రమే ఇతరులకు ఉపకారం చేయవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్ సూపర్నెంట్ సూపర్డెంట్ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 71 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్వచ్ఛంద సంస్థలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మహిళలు రక్తదానం చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో శ్రీశ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్ డాక్టర్ నాగ శేఖర్ రెడ్డి బిపి డయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి, ఆదరణ స్వచ్ఛంద సంస్థ సత్యనారాయణ, సంస్కృతి సేవా సంస్థ ఒంటేరు శ్రీనివాసరెడ్డి, డాక్టర్ దిలీప్, శ్రీ శ్రీ హెూలీస్టిక్ జనరల్ మేనేజర్ నరసింహ, విద్యార్థి ఫౌండేషన్ విజయభాస్కర్ రెడ్డి, వేములపాటి సూర్యనారాయణ రెడ్డి, ప్రాణదాత రాజు, సమాజ సేతు ఫౌండేషన్ రవీంద్ర, ఆర్నాల్డ్ జిమ్ న్యామతుల్లా, డాక్టర్ మురుకుటి సూర్యనారాయణ రెడ్డి, ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫ్రెండ్స్ ఉమర్, డివైఎఫ్ఐ విశ్వనాథ్, మదర్ తెరిసా సేవా వృద్ధాశ్రమం రాజేష్, జనవిజ్ఞాన వేదిక తవ్వ సురేష్, సునీత, మధుసూదన్ రెడ్డి, మహిత, వీరయ్య, రాజ్యలక్ష్మి, వివేకానంద ఫౌండేషన్ రామకృష్ణారెడ్డి, ఎస్ఎఫ్ఐ రాహుల్, అజయ్, సిఐటియు సత్యనారాయణ, విజయ్ కుమార్, రాఘవ, భగత్ సింగ్ బ్లడ్ డొనేషన్ గ్రూప్ డేవిడ్, స్నేహ సేవా సమితి మధు, వాత్సల్య చారిటబుల్ ట్రస్ట్ సలీం, మై స్పేస్ టైక్వాండో సలీం, సి ఎ సురేష్ కుమార్ రెడ్డి, సృజన శ్రీను, పౌర హక్కుల సంఘం వెంకటేష్, గవర్నమెంట్ హాస్పిటల్ ప్రసాద్ రెడ్డి, అమృత తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 7 చలో విజయవాడ

## – విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాటం – బి.నాయబ్ రసూల్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, 2022 పి ఆర్ సి అరియర్స్ ను వెంటనే కార్మికులకు ఇవ్వాలని ఆగస్టు 7న చలో విద్యుత్ సౌధ విజయవాడ గొడపత్రాలు విడుదుల సంపూర్ణ మద్దతు తెలియజేసిన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నాయాబ్ రసూల్ శు క్రవారం దువ్వూరు సెక్షన్ విద్యుత్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ కార్మికులసమస్యలపై ఆగస్టు7 విజయవాడలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గోడ పత్రలు విడుదల చేయడమైనది. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం). ఈ గొడ పత్రాలు విడుదల ఉద్దేశించి ఎన్ ఈఈయు రాష్ట్రఉపాధ్యక్షులు బీ. నాయబ్ రసూల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కోటి రూపాయలు ఇన్సూరెన్స్ కార్మికులకు ఇవ్వాలి. గత 20 ,25 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని అలాగే 2022 పిఆర్సి అరియర్స్ ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని అలాగే కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలని ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ వినియోగించాలని అలాగే కార్మికులకు అనారోగ్యం పాలైన యాక్సిడెంట్ గురైన ఉచితంగా అన్లిమిటెడ్ హెల్త్ కార్డులను కార్మికులకు ఇవ్వాలని అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు



ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కానందున ఆగస్టు 7వ తేదీన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్ సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఈ ఆందోళన పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము . ఈ కార్యక్రమంలో యునైటెడే ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసులు, డివిజన్ ప్రధాన కార్యదర్శి బి. నాయబ్, డిస్కం ఉపాధ్యక్షుడు శీలం సుబ్బరాయుడు, బండి రామ్మోహన్, మైదుకూరు డివిజన్ కార్యదర్శి పి సి కొండయ్య యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.శ్రీపతి సీనియర్ అసిస్టెంట్ లైన్మెన్ శంకర్ రెడ్డి, దువ్వూరు ఏ ఎల్ ఎం నరసింహ సబ్ స్టేషన్ లైన్మెన్ బ్రహ్మయ్య, అలాగే గ్రేడ్ 2 జేఎల్ఎంఎస్ శివతేజ, శివరాం, జై సింహా, తాహిర్ భాష, మాబు షరీఫ్, దౌలా తదితరులు పాల్గొన్నారు

# వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

## ఉల్లాస్ పథకం పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సమీక్ష

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం లో భాగంగా ఉల్లాస్ పథకాన్ని రూపొందించినట్లు జేసీ అదితి సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (యు ఎల్ ఎల్ ఎ ఎస్) ఉల్లాస్ పథకం పై జేసీ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ... దేశంలో 2029 సంవత్సరం నాటికి 100 శాతం అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అక్షర ఆంధ్ర పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. 15- 59 సం. మధ్య వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువుకొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, మరియు ఆర్థిక విద్యను వాలంటీర్ టీచర్ ద్వారా అందించడమే ఉల్లాస్ పథక లక్ష్యమని తెలిపారు. గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 23,170 మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా నిర్దేశించుకోగా అందులో 87% ఉత్తీర్ణత సాధించామన్నారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలోని నిరక్షరాస్యులను గుర్తించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మందిని లక్ష్యంగా పెట్టుకోగా జిల్లాలో మొత్తం 1,014 65 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో డిఆర్డిఏ నుంచి 69,332 మంది మహిళలు, ఉపాధి హామీ కూలీల నుంచి 12,892 మంది పురుషులు, అర్బన్ లో మెప్మా నుంచి మహిళలు, పురుషులు కలిపి 19241 మందిని లక్ష్యంగా గుర్తించామని వారిపై దృష్టి సారించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈనెల జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు డిఆర్డిఏ క్లస్టర్ కోఆర్డినేటర్, మెప్మా ఆర్పీలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది,విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యుల సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. డి ఆర్ డి ఏ, జిల్లా విద్యాశాఖ, ఎన్ ఆర్ ఈ జి ఎస్, మెప్మా,ఐసిడిఎస్, గ్రామీణ, వార్డు సచివాలయ సిబ్బంది, సమన్వయ సహకారంతో పనిచేయాలని



సూచించారు. ఈ పథకం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను వచ్చేనెల ఆగస్టు 7వ తేదీ నుంచి ఫిబ్రవరి నెల వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, నిరంతర విద్య వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా ఆర్థిక,డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతకు సంబంధించిన అంశాలపై టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వీడియోల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణా తరగతులు ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలు, ప్రైమరీ పాఠశాలలలు, కమ్యూనిటీ కేంద్రాలలో ఆరు నెలల పాటు సాయంత్రం వేళల్లో నిర్వహించబడతాయని తెలిపారు. ఈ పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారని, మెంబర్ కన్వీనర్ గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, సభ్యులుగా జెడ్పి సీఈవో,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్,ఉమెన్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్,డిపిఓ, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డి పి ఆర్ ఓ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు ఉంటారని తెలిపారు. అలాగే మండల స్థాయిలో ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు చైర్మన్లుగా ఇతర సభ్యులు ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఎం .వి సుబ్బారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, డిఆర్డిఏ, డీఈఓ, జి ఎస్ డబ్ల్యూ ఎస్, డ్వామా, జిల్లా పరిషత్, మెప్మా,జిల్లా పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి లారీ బోల్తా



**వల్లూరు మేజర్‌న్యూస్:** కడప తాడిపత్రి జాతీయ రహదారి పై వల్లూరు మండల పరిధిలోని గొటూరు పెట్రోల్ బంకు" దర్గా మధ్యలో ఓ వెంచర్ వద్ద ఈ రోజు శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఓ లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డుపక్కన పడిపోయింది. లారీ అనంతపురం నుండి చెన్నై దిశగా ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్రమత్తు కారణంగా వాహనం అదుపుతప్పినట్లు సమాచారం. అయితే, ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊపిరి పీల్చుకునే విషయంగా మారింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలే సంభవించాయని సమాచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది..

# వివిధ సమస్యలపై సర్పంచ్ ఆరా

## - ఎవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీరామనగర్ ప్రాంతంలోని వివిధ సమస్యలపై సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు ఆరాతీసారు. శుక్రవారం ఆ ప్రాంతంలో నెలకొన్న సమస్యల పట్ల ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాంతాల్లో తాగునీరు సరఫరాపై ఇబ్బందిగా ఉందని, పారిశుధ్య సమస్య కూడా పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. దీనిపై సత్వరమే స్పందించిన ఆయన పంచాయతీ సిబ్బంది ద్వారా అదనపు పైపులను ఏర్పాటు చేశారు. అలాగే ఆ ప్రాంతంలోని పారిశుధ్యాన్ని పరిష్కరించారు. ఎవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు సునిల్, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## -యూటీఎఫ్ పిలుపు



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** బదిలీలు పూర్తయి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల పొజిషన్ ఐడీలు రాకపోవడం, జీతాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు కడప డి ఓ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ బదిలీలకు ముందు ప్రభుత్వం ఒక ప్రణాళిక బద్ధంగా వ్యవహరించకపోవడం వల్ల బదిలీ పొందిన ఉపాధ్యాయులు రిలీవ్ కావడంలోనూ, పొజిషన్ ఐడి లు క్రియేట్ చేయడంలోనూ, జీతాలు చెల్లించడంలోనూ తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని తెలిపారు. బ్యాంకులో తీసుకున్న రుణాలకు వడ్డీలు చెల్లించే పరిస్థితి వచ్చిందని,నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడం వలన జీతం మీద ఆధారపడిన ఉపాధ్యాయుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుంద తెలిపారు. అలాగే ఒకవైపు నుండి బోధనేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయులను దూరంగా పెడతామని ప్రభుత్వం పదేపదే చెబుతూ బోధ నేతర కార్యక్రమాలను మాత్రం విపరీతంగా పెంచి ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నదని తెలిపారు. యాప్ ల సంఖ్య తగ్గించినప్పటికీ ఒకే యాప్ లో విపరీతమైన సమాచారాన్ని పొందుపరిచి నిరంతరం వాటిని పర్యవేక్షించుటకే సమయాన్ని వెచ్చించవలసి వస్తున్నదని విద్యార్థులకు విద్యను బోధించే అవకాశం ప్రభుత్వం కల్పించడం లేదని తెలిపారు. తక్షణమే బోధనేతర కార్యక్రమాలను అన్నింటిని రద్దు చేయాలని తెలిపారు. విద్యాశాఖ వ్యవహరిస్తున్న వింత పోకడలను నిరసిస్తూ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం సాయంత్రం 4 గంటల నుండి నిరసన ఆందోళన కార్యక్రమం కడప డీఈఓ కార్యాలయం వద్ద చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎక్కువ మంది ఉపాధ్యాయులు పాల్గొనవలసిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో ట్రెజరర్ నరసింహారావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పిఈటీ ఉపాధ్యాయులు ఆగస్టు 4 వ తేదీ లోపు పంపాలి

**కడప ఎడ్యుకేషన్ (మేజర్‌న్యూస్):** వై ఎస్ఆర్ కడప జిల్లాలోని, గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న వ్యా యామ ఉపాధ్యాయులు 2025 -26 - 2026 - 27 వార్షిక సం నికి గాను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ (యు-14, 17) పోస్ట్ (ఎస్ జీ ఎఫ్ ) నకు ఆశక్తి ఉన్న ఉపాధ్యా యులు( ఎస్ ఏ-పి ఇ పిఈటీస్) దరఖాస్తులు ఆగస్టు 04 తేది లోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాల యము వై.ఎస్.ఆర్ కడప జిల్లా లో (పనిదినం/ పనివేలల్లో). ఇవ్వాలని జిల్లా విద్యాశా ఖాధికారి షంసుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు

# రోడ్డు భద్రతపై ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన సదస్సు

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత - కడప ట్రాఫిక్ సిఐ జావిద్

**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ. సంబంధించిన డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, నివారణ పై ఆర్టీసీ ఆర్.ఎం కార్యాలయం లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కడప ట్రాఫిక్ సి.ఐ డి.కె జావీద్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ మాట్లాడుతూ ఆర్.టి.సి. బస్సులో ప్రయాణం అంటేనే సురక్షిత ప్రయాణం అని అన్నారు. ఒక బస్సు లో సుమారు 40 నుండి 50 మంది ప్రయాణికుల ప్రాణాలు ఒక డ్రైవర్ చేతిలోనే ఉంటాయి, కాబట్టి డ్రైవర్ ఎల్లప్పుడూ జాగ్రత్తగా బస్సును నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం ప్రమాదకరమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు,. ప్రతి ఒక్కరు వారి కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆహారం, వ్యాయామంపై దృష్టి పెట్టాలని సూచించారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపరాదు అన్నారు. సిగ్నల్ జంప్, రాష్ డ్రైవింగ్ లు



చేయకూడదన్నారు, కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఆర్టీసీ డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాటుసారా రహిత జిల్లాగా కడప

## జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** వైయస్సార్ కడప జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బిసి హాలులో.. జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో... నాటుసారా నిర్మూలనా కార్యక్రమం నవోదయం 2.0 పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేశారన్నారు.జిల్లాలో నాటు సారా తయారీ పూర్తిగా నిర్మూలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులకు ఆమె అభినందనలు తెలియజేశారు.నాటు సారా రహిత జిల్లాగా మారడం ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా నాటుసారా తయారీ, అమ్మకాలు గానీ, ఎటువంటి కేసులు గానీ నమోదు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని స్పష్టం చేశారు.జిల్లాలో సారా వృత్తిలో ఉన్న వారిని గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ....జిల్లాలో ఐడి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 1 గ్రామం, బి కేటగిరిలో 8 గ్రామాలు, సి కేటగిరిలో 1 గ్రామాన్ని గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన 10 గ్రామాల్లోని 36



మంది ఐడి లిక్కర్ తయారీ దారులను.. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి.. సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించిన సంబందిత రాయితీలను, పథకాలను అందించి ఆ10 గ్రామాల్లో నాటు సారాను నిర్మూలించామన్నారు.అలాగే జిల్లాలో 18 గంజాయి కేసుల్లో 62 మంది అరెస్టు చేసి 29 కేజీల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. అలాగే వారికి సంబంధించిన 17 వెహికల్స్ సీజ్ చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్, డిఇఓ శంషూద్దీన్, సోషల్ సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,పోలీస్,అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తున్న కాశినాయన మండల ఎంఈఓల పై చర్యలు తీసుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్

**బద్వేల్ (కాశి నాయన )మేజర్ న్యూస్:** విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న కాశినాయన మండల విద్యాశాఖ అధికారులపై జిల్లా విద్యాశాఖ అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గ పరిధిలోని కాశినాయన మండలంలో ప్రభుత్వ సొమ్మును జీతంగా తీసుకుంటూ, తీసుకుంటున్న జీతానికి న్యాయం చేయకుండా మండల విద్యాశాఖ అధికారి ఓ.నిర్మల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కలసపాడు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తూ, కాశినాయన మండల విద్యాశాఖ అధికారి -1 గా పని చేస్తున్న ప్రేమ్ సాగర్, కాశి నాయన మండల విద్యాశాఖ అధికారిగా కొనసాగుతున్న నిర్మల లకు మధ్య సరైన సమన్వయం లేకపోవడం వల్ల కాశినాయన మండల విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ఎంఈఓ 2 గా వ్యవహరిస్తున్న నిర్మల పాఠశాలల పర్యవేక్షణలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎంఈఓ లు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి సైతం సక్రమంగా హాజరు కావడం లేదని ఆరోపించారు. మండలంలోని సింగిల్ టీచర్ పాఠశాలల ఉపాధ్యాయులు సెలవు పెడితే ఆ పాఠశాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదన్నారు. తత్ఫలితంగా పాఠశాలను మూతపడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మండలానికి విద్యాశాఖ అధికారిణి ఎంఈఓ కార్యాలయానికి సక్రమంగా రాకపోవడం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన సమయపాలన పాటించకపోవడం, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించటమేనని ఆయన ఆరోపించారు. సదరు విద్యాశాఖ అధికారి వైఖరి వల్ల దళిత సామాజిక వర్గానికి చెందిన పేదలు నివసించే వరికుంట్ల ఎస్సీ కాలనీలో పాఠశాలలో టీచర్లు లేక విద్యార్థులకు చదువులు చెప్పే గురువులు కరువయ్యారని విమర్శించారు. మండల పరిధిలోని టీచర్లు వ్యక్తిగత పనుల నిమిత్తం ఎంఈఓ అనుమతితో సెలవు తీసుకున్నప్పటికీ సెలవులు తీసుకున్న ఉపాధ్యాయుల స్థానంలో పాఠశాలలకు బోధించుటకు వీలుగా ప్రత్యామ్నాయంగా ఉపాధ్యాయులను కూడా నియమించడంలేదని విమర్శించారు.

మండల విద్యాశాఖ పనితీరు సక్రమంగా లేకపోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఇటీవలే రెండు మూడు సార్లు మండలాన్ని సందర్శించారన్నారు. అయినప్పటికీ వారిలో ఎలాంటి మార్పు లేదన్నారు. ఎంఈఓలు మండలంలో బాధ్యతలు చేపట్టిన నాటినుండి చాలా స్కూళ్లు తిరోగమనం వైపు నడుస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాశినాయన మండలం విద్యాశాఖ అధికారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొని మండలంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయుటకు తగిన చర్యలు తీసుకోనవలసిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# బీమా పథకాలపై యూనియన్ బ్యాంక్ అవగాహన సదస్సు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక భీమా పథకాల గురించి అవగాహన కల్పించుట కొరకు బి. కోడూరు మండలం పాయల కుంట్ల గ్రామంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన సురక్ష, జీవనజ్యోతి, భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష, అటల్ పెన్షన్ యోజన పథకాలపై ఆ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లన్నారు. సైబర్ నేరగాళ్లు వేసే వలలో చిక్కుకోకుండా జాగ్రత్త వహిం చాల న్నారు. మెగా ఆఫర్స్ తో పెద్ద పెద్ద బహుమతులతో మనకు ఆశ చూపే వా టిని నమ్మరాదు అన్నారు. అవసరమైతే పోలీసువారి సహాయం తీసు కో వాల ని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనే జర్ సు మతి,బ్యాంకు సిబ్బంది,వెలుగు సిబ్బందిమరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గర్భిణీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలి!

## డీఎండిఎస్ కమిటీ సమీక్ష సమావేశంలో జేసీ అదితిసింగ్





**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** గర్భిణీలపై ప్రత్యేక పర్యవేక్షణతో పాటు... వైద్యులు, ఐసిడిఎస్ సిబ్బంది అంకిత భావంతో భాద్యతా యుతంగా విధులు నిర్వర్తించి నపుడే ప్రసూతి సమయంలో మాతృ మరణా లను అరికట్టగ లమని జేసీ అదితిసింగ్ పేర్కొ న్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా స్థాయి ప్రసూతి మరణాల విచారణ (డిఎండీస్) కమిటీ సమీక్ష సమావేశం జేసీ అదితి సింగ్ అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా జేసీ మాట్లా డుతూ.. జిల్లాలో ప్రసూతి మరణాల రేటును 0 శాతం కు తీసుకువచ్చేందుకు వైద్యాధికారులు, అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలు. ప్రతిఒక్కరూ భాద్యతయుతంగా అంకిత భావంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా.. జిల్లాలో 2025 జనవరి నుండి మార్చి మాసం వరకు సంభవించిన 3 ప్రసూతి మరణాలకు సంబంధించి.. బాధిత కుటుంబ సభ్యులు, సంబంధిత పి.హెచ్.సి.లు, సి.హెచ్.సి.ల వైద్యాధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లతో విచారణ నిర్వహించారు. మాతృ మరణాలకు సంఘటనల వివరాలను, కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... పి.హెచ్.సి.లు, సి.హెచ్.సి. లలో వైద్యాధికారులు క్రమం తప్పకుండా వారి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో నమోదయిన గర్భవతులు, బాలింతల వివరాలను తెలుసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల మెడికల్ ఆఫీసర్, అంగన్వాడి సూపర్ వైజర్లు నిరంతరం అప్రమత్తంగా మెలగాలన్నారు. వారి ఆరోగ్యపరిస్థితిపై సంబందిత ఆరోగ్య కార్యకర్తలతో, ఐసీడీఎస్ సిబ్బందితో వైద్యాధికారులు సమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఉమామహేశ్వర కుమార్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, రిమ్స్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, సంబందిత వైద్యాధికారులు, అంగన్వాడీ సూపవైజర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు మంది జూదరులు అరెస్ట్

## కేసు నమోదు చేసిన పోలీసులు.

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దుర్గా మోహన్ కు రాబడిన సమాచారం మేరకు పోరుమామిళ్ల పట్టణం పోట్టిగారి వీధిలోని కంప చెట్ల వద్ద పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 3070/- రూపాయల నగదును, 52 పేక ముక్కలను స్వాదినం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.